



# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 24-10-2017 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 40 పేజీలు : 8 వెల : 1 రూపాయి



### క్లిష్టసమయంలో బాధ్యతలు స్వీకరించా

## సంక్షోభాన్ని అధిగమించా

- ఇదే అవకాశంగా మలుచుకున్నా
- ఏపీ సీఎం చంద్రబాబు
- ఇన్వెస్ట్‌మెంట్‌కు పైదేశాల సన్నద్ధత
- భారత్‌లో పెట్టుబడులకు ఏడీఐఏ సిద్ధం

అబుదాబి: అబుదాబి ఇన్వెస్టుమెంట్ అథారిటీ ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు బృందం కలిసింది. భారత్‌లో పెట్టే బిలియన్ యూఎస్ డాలర్ల పెట్టుబడుల్లో అత్యధిక శాతం ఏపీలో పెట్టేందుకు ఏడీఐఏ సంసిద్ధత వ్యక్తం చేసింది. గతంలో అత్యంత క్లిష్ట సమయంలో సీఎంగా బాధ్యతలు స్వీకరించానని, సంస్కరణలు చేపట్టి సంక్షోభాన్ని అధిగమించానని చంద్రబాబు వివరించారు. మళ్లీ తరువాయి 2లో

## 20 విమానాలు.. ఎక్స్‌ప్రెస్‌వేపై ల్యాండింగ్..



లక్నో: భారత వైమానిక దళానికి చెందిన విమానాలు రేపు ఉత్తరప్రదేశ్‌లో ఉన్న లక్నో-ఆగ్రా ఎక్స్‌ప్రెస్‌వేపై ల్యాండ్ కానున్నాయి. ఐఏఎఫ్ డ్రిల్స్‌లో భాగంగా ఈ విన్యాసాలను చేయనున్నారు. దేశంలోనే లక్నో-ఆగ్రా లేన్ హైవే అత్యంత పొడవైనది. ఇది 302 కిలోమీటర్లు ఉంటుంది.

ఐఏఎఫ్ ఫైటర్లతో పాటు ట్రాన్స్‌పోర్ట్ ప్లేన్లు కూడా ఈ ఈవెంట్‌లో పాల్గొన్నాయి. 16 యుద్ధ విమానాలు, నాలుగు రవాణా విమానాలు.. ఎక్స్‌ప్రెస్‌వేపై దిగనున్నాయి. ఫైటర్ ప్లేన్ల జాబితాలో సుఖోయ్ 30ఎంకేఐ, మిరాజ్, జాగ్వర్ ఉన్నాయి. ట్రాన్స్‌పోర్ట్ క్యాటగిరీలో.. ఏఎన్32, సీ130 హెర్క్యూల్స్ విమానాలు ఉన్నాయి. ఆపరేషనల్ ఎక్సర్‌సైజ్‌లో భాగంగా భారత వైమానిక దళం ఈ ఈవెంట్‌ను ఆర్గనైజ్ చేస్తున్నది. ఉన్నావ్ జిల్లాలోని బంగెర్‌మావూ ప్రాంతంలో ఉన్న మూడు కిలోమీటర్ల హైవేపై ఈ విమానాలు దిగుతాయి. ఇది లక్నో నుంచి కాన్పూర్ మధ్య ఉంటుంది. ఎమర్జెన్సీ టేకాఫ్, ల్యాండింగ్స్‌ను పరీక్షించేందుకు ఐఏఎఫ్ ఈ విన్యాసాలను చేయనున్నది.

## హిమాచల్ తీర్పు

### ఇటు వీరభద్రుడి విక్రమాదిత్య..
### అటు నడ్డా వర్సెస్ అనురాగ్ ధుమాల్



సిమ్లా: హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు నాయకుల వారసుల రంగ ప్రవేశానికి మార్గం సుగమం చేస్తున్నాయి. ఇటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత సీఎం వీరభద్ర సింగ్ 83 ఏళ్ల వయస్సుకు చేరుకోవడంతో తన కుమారుడు విక్రమాదిత్య సింగ్‌ను తన రాజకీయ వారసుడిగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు 73 వసంతాలు దాటిన ప్రతిపక్ష బీజేపీ సీనియర్ నేత ప్రేమ్ కుమార్ ధుమాల్ పార్టీలో తన విరోధి - కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డాకు వ్యతిరేకంగా ఎంపీ తనయుడు అనురాగ్ ఠాకూర్‌ను తన రాజకీయ వారసుడిగా బరిలోకి దింపాలని యోచిస్తున్నారు.

68 అసెంబ్లీ స్థానాలు గల హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష బీజేపీ మధ్య ముఖాముఖీ పోరు జరుగనున్నాయి. రాజకీయాలకు అతీతంగా ఇరు పార్టీల నాయకుల వారసుల రాజకీయ అరంగ్రేటానికి దారి సుగమవుతున్నది. సహజంగానే హిమాచల్ ప్రదేశ్ వాసులంతా నేతల తదుపరి వారసుల కోసం చర్చిస్తున్నారని హిమాచల్ ప్రదేశ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఆర్ఎస్ చౌహాన్ తరువాయి 2లో

## రాజస్థాన్ ప్రభుత్వంపై హైకోర్టులో పిల్



జయపుర: రాజస్థాన్ ప్రభుత్వం తీసుకొచ్చిన వివాదాస్పద బిల్లుకు వ్యతిరేకంగా సోమవారం ఆ రాష్ట్ర హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. సీఎం వసుంధర రాజే ప్రభుత్వం తీసుకొచ్చిన బిల్లును వ్యతిరేకిస్తూ ఓ న్యాయవాది ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. ఈ ఆర్డినెన్స్ అధికారులు, ప్రజాప్రతినిధులను నేరాలకు పాల్పడమని లైసెన్సు ఇచ్చినట్లు ఉందని సదరు తరువాయి 2లో

### నవంబరుకల్లా ముసాయిదా ఓటర్ల జాబితాను
## సిద్ధం చేయాలి

### రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి బన్వర్‌లాల్



విశాఖపట్నం: ఓటర్ల జాబితా ఇంటెన్సివ్ సవరణను వేగవంతం చేసి నవంబరు మాసాంతానికల్లా ముసాయిదా ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని తెలుగు రాష్ట్రాల ముఖ్య ఎన్నికల అధికారి బన్వర్‌లాల్ అధికారులను ఆదేశించారు సోమవారం స్థానిక ప్రభుత్వ అతిది గృహంలో విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలలోని పురపాలక సంఘాలు, నగర పంచాయితీల ఓటర్ల నమోదు అధికారులతో ఆయన సమావేశమై ఓటర్ల జాబితా ఇంటెన్సివ్ సవరణ కార్యక్రమం ప్రగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుది ముసాయిదా ఓటర్ల జాబితాను డిశెంబరు 6 కల్లా ప్రచురించాల్సి ఉంటుందని అయినప్పటికీ వారం రోజుల ముందే ఈ జాబితాను సిద్ధం చేయాలని అధివరులకు ఆయన సూచించారు. ఓటర్ల సవరణ జాబితాను సిద్ధం చేయాలని అధికారులకు ఆయన సూచించారు. ఇందుకు గత ఏడాది విశాఖలోని ఉత్తమ విధానాలను అనుసరించాలని, అదే విధానాన్ని అన్ని జిల్లాలు అనసరించాలని ఆయన అన్నారు. ఓటర్ల నమోదు, తొలగింపు మొదలైన వన్నీ ఆన్‌లైన్ ద్వారానే జరగాలే తప్ప ఎటువంటి మాన్యువల్ ఫార్ములా ఉపయోగించరాదని తరువాయి 2లో

### బ్రేకింగ్ న్యూస్
## కాంగ్రెస్‌లోకి హార్దిక్ పటేల్?



అహ్మదాబాద్: గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల వేళ రాజకీయ పరిణామాలు వేగంగా చోటుచేసుకుంటున్నాయి. పటేళ్ల రిజర్వేషన్ పోరాట నేత హార్దిక్ పటేల్ కాంగ్రెస్‌లో చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి.

గుజరాత్ పర్యటనలో ఉన్న రాహుల్ గాంధీ సోమవారంనాడు అహ్మదాబాద్‌లోని ఓ హోటల్‌లో హార్దిక్ పటేల్‌ను కలుసుకున్నారు. దీంతో హార్దిక్ పటేల్ కాంగ్రెస్‌లో చేరడం ఖాయమైందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అహ్మదాబాద్‌లో కాంగ్రెస్ నిర్వహిస్తున్న 'ఓబీసీ నవసర్జన్ జనాదేశ్ మహాసమ్మేళన్'లో రాహుల్ పాల్గొనున్నారు.

ఈ నేపథ్యంలో ఈ ఇరువురు నేతలూ సమావేశం కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. రాహుల్ సభలో హార్దిక్ కూడా పాల్గొంటారని తెలుస్తోంది.

అయితే, హార్దిక్ కాంగ్రెస్‌లో చేరే విషయాన్ని ఇదే వేదక నుంచి ప్రకటిస్తారా లేదా అనేది ప్రస్తుతం ఉత్కంఠ రేకెత్తిస్తోంది.

### శిక్షణతో సమర్థత పెరుగుతుంది

### రాష్ట్ర గనుల శాఖ మంత్రి సుజయకృష్ణ రంగారావు



విశాఖపట్నం: ఒత్తిడిని అధిగమించి సమర్థతకు సానపెట్టుకునేలా శిక్షణలు ఉపయోగపడతాయని రాష్ట్ర గనుల మంత్రి ఆర్.వి. సుజయ్ కృష్ణ తరువాయి 2లో

### టేకిట్ ఈజీ



కోర్టు తీర్పుతో అయ్యగార్ షాక్‌లో ఉంటే మీరేంటి? యాత్ర ఎప్పుడు ప్రారంభిస్తారు అని అడగడానికి వచ్చారు



### జగన్‌కు కోర్టులో
## మళ్లీ ఎదురుదెబ్బ

- జగన్ పిటిషన్‌ను డిస్మిస్ చేసిన కోర్టు
- పాదయాత్రకు నిరాకరణ
- అప్పీలుకు వెళ్లే యోచనలో జగన్

హైదరాబాద్: వైసీపీ అధినేత జగన్‌కు సీబీఐ కోర్టులో మళ్లీ ఎదురు దెబ్బ తగిలింది.

జగన్ పిటిషన్‌ను కోర్టు డిస్మిస్ చేసింది. పాదయాత్ర కోసం కోర్టుకు వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపునిచ్చేందుకు సీబీఐ కోర్టు నిరాకరించింది. మినహాయింపు ఇస్తే విచారణ ఆలస్యమవుతుందని సీబీఐ, ఈడీ వాదనలు వినిపించాయి. సీబీఐ, ఈడీ వాదనలను న్యాయస్థానం ఏకీభవించింది.

అప్పీలుకు వెళ్లే యోచనలో జగన్ ఉన్నట్లు సమాచారం.



# వుడా కార్యాలయంలో అగ్నిప్రమాదం





విశాఖ సిటీ: నగరంలోని సిరిపురంలో గల ఉడా భవనం మొదటి అంతస్తులో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ అంతస్తులో వాణిజ్య పన్నుల విభాగం ఉంది. అగ్ని ప్రమాదంలో కురుపాం మార్కెట్‌కు సంబంధించిన వాణిజ్య పన్నుల రికార్డులు కాలి బూడిదయ్యాయి. సోమవారం సాయంత్రం 5గంటల ప్రాంతంలో అకస్మాత్తుగా అగ్ని జ్వాలలు ఎగసిపడినట్లు ఉడా సిబ్బంది తెలిపారు. అగ్నిమాపక అధికారులు శకటాలతో సంఘటనా స్థలానికి చేరుకుని రెండు గంటల పాటు శ్రమించి మంటలను అదుపు చేశారు. శకటాలు లోనికి వెళ్లేందుకు భవనం అద్దాలు పగులగొట్టాల్సి వచ్చింది. జీవీఎంసీ కమిషనర్ హరినాయణన్, డీసీపీ పకీరప్ప, డీసీఎం నాగేందర్ సంఘటనా స్థలం వద్దకు హుటాహుటిన చేరుకుని ఘటనపై ఆరా తీశారు.

## ఘనంగా నాగుల చవితి వేడుక



రావులపాలెం : మండలంలో అన్ని గ్రామాల్లో సోమవారం నాగుల చవితి వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు.

వేకువఝాము నుండి భక్తులు ఆయా గ్రామాల్లో గల పుట్టల వద్దకు చేరుకొని పాలు, గుడ్లు, పండ్లు, చలివిడి, నువ్వుపప్పు ప్రసాదంగా సమర్పించి నాగదేవతకు మొక్కులు తీర్చుకున్నారు. దీపావళి అమావాస్య తరువాత వచ్చే కార్తీక శుద్ధ చతుర్థశి రోజు నాగుల చవితి పండుగ జరుపుకుంటారని, ప్రకృతి మానవ మనుడగకు జీవనాధారమైన, దైవ స్వరకూపంగా భావించి మన పూర్వీకులు చెట్టును, పుట్టను, రాయిని, రప్పను, కొండను, కోనను, నదిని, పర్వతాన్ని ఇలా సమస్త ప్రాణి కోటిని దైవ స్వరూపంగా చూసుకుంటూ పూజిస్తున్నారని అర్చకులు పెడసనగంటి సీతారామమూర్తి శర్మ అవధాని తెలిపారు. ఈ పర్వదినాన్ని తమతమ కుటుంబ సభ్యులు సుఖ సౌఖ్యాలతో సంతోషంగా ఉండాలని కోరుకుంటూ, నాగ దోషం ఉన్నవారు నాగుల చవితి రోజు కుటుంబ సమేతంగా పుట్టలో పాలు పోసి నాగ దోషనివారణకు పూజలు చేసారు.

## ప్రజావాణికి 14 వినతులు

రావులపాలెం : స్థానిక తహశీల్దారు కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం డిప్యూటీ తహశీల్దారు కొప్పిశెట్టి దుర్గారావు నిర్వహించారు. ఈ ప్రజావాణికి పించన్ల కొరకు-4, ఇంటి స్థలం కొరకు-2, ఇంటిలోను కొరకు -2, రేషను కార్డు కొరకు-3, ఇతర విషయాలపై -3 మొత్తం 14 వినతులు వచ్చినట్లు ఆయన తెలిపారు. వినతులను పరిశీలించి పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.

## ఘనంగా పుట్టినరోజువేడుక

రావులపాలెం : రావులపాలెం వర్తక సంఘ భవనంలో సోమవారం పార్లమెంటు బిసి సంక్షేమ సంఘ అధ్యక్షులు మన్నే నాగేశ్వరరావు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బిసి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి మట్టపర్తి సూర్యచంద్రరావు, బిసినాయకులు ముప్పిడి శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ మన్నే నాగేశ్వరరావు మరిన్ని పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవాలని, ఇంకా అత్యున్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్. యాదవ్, జె. కేశవ్, కె. వేణు, పులపర్తి రవిబాబు, గుబ్బల మూర్తి, దాసరి ప్రసాద్, ఇళ్ళ సతీష్, గుబ్బల వీర్రాజు, గుబ్బల సుబ్రహ్మణ్యం, పి. చింతారావు యాదవ్, సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 1 నుంచి తెలుగు దండు సత్యాగ్రహం

**- తెలుగు భాషా సంస్కృతుల అభివృద్ధి, అధ్యయన కమిటీ నివేదిక వెంటనే అమలు చేయాలని డిమాండ్**



విశాఖపట్నం : తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ ఏర్పాటు చేసి, తెలుగు భాష, సంస్కృతుల అభివృద్ధి అధ్యయన కమిటీ నివేదికలను ప్రభుత్వంచే అమలు చేయించడమే లక్ష్యంగా నవంబరు ఒకటో తేదీ బుధవారం నుంచి 'తెలుగు దండు సత్యాగ్రహం పేరిట నిరశన దీక్ష ప్రారంభించనున్నట్టు సంస్థ సమన్వయకర్త పరవస్తు ఫణిశయన సూరి వెల్లడించారు. జీవీఎంసీ ఎదరు గాంధీ మహాత్ముని (విగ్రహం) సాక్షిగా.. తెలుగుతల్లి పాదాల వద్ద ఏర్పాటు చేసే వేదికపై ఈ నిరశన దీక్షలకు తెలుగుదండు సమాయత్తమయ్యిందని ఆయన పేర్కొన్నారు. సూరి ఆధ్వర్యాన విశాఖ పౌర గ్రంథాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన 'తెలుగు దండు విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం ఈ మేరకు కంకణం కట్టుకొని పనిచేసే మూడు కమిటీల ఎంపిక జరిగింది. గౌరవ సలహామండలిగా విజయ్ నిర్మాణ్ కంపెనీ అధినేత డాక్టర్ సూరపనేని విజయ్ కుమార్, ఆచార్య కేఎస్ చలం, సీఎస్ రావు, ఉపాధ్యాయ సంఘాల నాయకుడు సింహాద్రప్పడు ఎంపికైనట్టు సూరి ప్రకటించారు. కార్యనిర్వాహక మండలి సభ్యులుగా శేఖరమంత్రి ప్రభాకర రావు, కొణతాల రాజు, సీనియర్ పాత్రికేయులు నాగబోయిన నాగేశ్వర రావు (ఎన్ఎన్ఆర్), బందిలి రతన్ రాజు, వైవీఎన్ శర్మ, ఆచార్య విశేవశ్వరంర బర్మా నాయుడు, అరుణ్ కుమార్ ఉంటారన్నారు. కర్యాకర్తలమండలిలో కొసనా, దేవిశ్రీ, శంకర్ నీలు, శ్రీలక్ష్మి, ఉదయశ్రీలను సమావేశం ఏకగ్రీవంగా ఎంపిక చేసుకుందని నిర్వాహకులు ప్రకటించారు.

నేటి విద్యావిధానంలో ఆంగ్లమాధ్యమం 'పులి-బాటసారి-బంగారుకడియం' కథలా తయారైందని ఈ సందర్భంగా తెలుగుదండు సమన్వయకర్త పరవస్తు ఫణిశయన సూరి ఎద్దేవా చేశారు. ఆంగ్లభాష మోజులో, వేలం వెర్రిలో మన బిడ్డలు పిట్టల్లా రాలిపోతున్నారని ఇప్పటికైనా మేల్కొని ఈ వేలం వెర్రికి చరమగీతం పాడి మన బిడ్డల్ని రక్షించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఆంగ్లానికి తాము వ్యతిరేకులం కాము కానీ తెలుగు భాష మన మనుగడకు ముఖ్యం, మన బిడ్డల్ని తెలుగువారిలా పెంచుదామని సూరి పిలుపునిచ్చారు. పురపాలక పాఠశాలల్లో ఆంగ్లమాధ్యమాన్ని తొలగించి పూర్వ స్థితి కొనసాగించాలని, ప్రభుత్వం నియమించిన భాషా సంస్కృతుల అభివృద్ధి అధ్యయన సంఘం ఇచ్చిన నివేదికను ప్రాధికార సంస్థను ఏర్పాటు చేసి దాని ద్వారా అమలు చేయించాలని ఈ మూడు నిక్కచ్చులు తెలుగుదండు ప్రామాణింగా పెట్టుకొని ఈ నిరశన సత్యాగ్రహ దీక్షకు శ్రీకారం చుడుతున్నట్టు చెప్పారు. ఈ మేరకు మంగళవారం నుంచి నగరంలోని అన్ని ప్రాంతాల్లో ప్రజలను జాగృతపరిచే కళా ప్రదర్శనలు కార్యక్రమాలు నిర్వహించ నున్నట్టు సూరి వివరించారు. రాజకీయాలతో, ప్రభుత్వంలోని వ్యక్తులతో తమకు సంబంధం లేదని తమ పోరాటం కేవలం తెలుగు భాష సంరక్షణకు సంబంధించిందేనని సూరి ప్రకటించారు. భాషాభిమానులను, భాషోద్యమ కారులను మభ్య పెట్టడం కోసం చిత్తశుద్ధి లేని పత్రికా ప్రకటనలతో.. నిర్లక్ష్య ధోరణితో కాలయాపన చేయకుండా ప్రభుత్వం తన భాషా విధానమేమిటో స్పష్టం చేసి, తేదీని ప్రకటించి అమలు పరచేంత వరకూ ఈ దీక్షను కొనసాగించాలని తాము సంకల్పించుకున్నట్టు ఆయన వివరించారు. 'మాతృభాష జాతి మనుగడకు రక్ష' అనే విషయాన్ని సరిగ్గా బోధించకపోవడమే ఈ అనర్థాలకు మూల కారణమని సూరి విశ్లేషించారు. ఈ పోరాటంలో కళాకారులు, కళా సంస్థలు, సాహితీవేత్తలు, సాహితీ సంస్థలు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిందడ్రులు, భాషావేత్తలు, భాషాభిమానులందరూ కలసిరావాల్సిందిగా ఆయన పిలుపునిచ్చారు.

## సాంకేతికతను అభివృద్ధికి వినియోగించండి

**వీసీ ఆచార్య జి.నాగేశ్వ రావు**

ఆంధ్రా యూనివర్శిటీః సాంకేతిక అభివృద్ధిని అభివృద్ధికి వినియోగించాలని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. సోమవారం ఉదయం ఏయూ గ్రంథాలయంలో నిర్వహించిన యూజర్ అవేర్‌నెస్ ప్రోగ్రాం ఆన్ జె గేట్ ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రామాణికమైన సమాచారాన్ని మాత్రమే అన్వేషించాలన్నారు. నేడు సమాచార ప్రవాహం కొనసాగుతోందని, ఇతరుల సమాచారాన్ని వినియోగించడం చట్టపరమైన చిక్కులను తెస్తుందన్నారు. పరిశోధన పత్ర రచనను అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. యూజీసీ ఇన్ఫిబినెట్‌తో విస్తృత సమాచారం పరిశోధకులకు అందుబాటులో ఉంటోందన్నారు.

రిసోర్స్ పర్సన్ ఇన్ఫర్మేటిక్స్ ఇండియా లిమిటెడ్ కన్సల్టెంట్ రవి శంకర్ మాట్లాడుతూ అంతర్జాలంలో సమాచారాన్ని సంగ్రహించడం ఎంతో అవసరమన్నారు. సరైన, ఖచ్చితమైన సమాచారాన్ని తక్కువ సమయంలో పొందడం ఎంతో కీలకమన్నారు. ప్రణాళికా బద్ధంగా దీనికి పనిచేయాలన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయంతో తనకు దశాబ్ద అనుబంధం ఉందన్నారు.

గ్రంధాలయాధికారి ఆచార్య కె.విశ్వేస్వర రావు మాట్లాడుతూ పరిశోధనలకు అవసరమైన సమచారాన్ని అంతర్జాలం నుంచి పొందడం, సక్రమంగా వినియోగించుకోవడం ఎంతో అవసరమన్నారు. దీనిలో భాగంగా ప్రతీ విభాగంలో అధ్యాపకులకు వీటిపై అవగాహన కల్పించడం జరుగుతోందన్నారు.

అందుబాటులో ఉన్న సాంకేతికతను లాభదాయకంగా చేసుకునే విధానాలలను రెండు రోజుల సదస్సులో వివరించడం జరుగుతోం దన్నారు.

## వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు



రావులపాలెం : స్థానిక ఇందిరా కాలనీలో నివశించుచున్న ఒక వ్యక్తి అదృశ్యమైనట్లు రావులపాలెం పోలీస్ స్టేషనులో కేసు నమోదైందని ఎస్సై సిహెచ్ విద్యా సాగర్ తెలిపారు. పోలీసులు తెలిపిన కధనం ప్రకారం ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం, జిలాన్ జిల్లా దంతోలికి చెందిన జగత్ నారాయణ కుటుంబ సంవత్సరం క్రిందట వ్యాపార రీత్యా రావులపాలెం ఇందిరా కాలనీలో నివాసముంటూ ఆత్రేయపురం మండలం, అంకంపాలెంలో పానీపూరీ వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నామని, ఈ నెల 19 న పార్టీ ఉందని చెప్పి ఇంటి నుండి తన భర్త తిరిగి రాలేదంటూ సోమవారం భార్య శివాని కుసువహ ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సిహెచ్ విద్యాసాగర్ తెలిపారు.

**మొదటి పేజీ తరువాయి**

## రాజస్థాన్ ప్రభుత్వంపై హైకోర్టులో పిల్

పిటిషన్‌దారుడు ఆరోపించారు. ఈ వివాదాస్పద బిల్లును వెంటనే రద్దు చేయాలంటూ కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఆందోళన చేపట్టింది. అవినీతిపరులను రక్షించేందుకే దీనిని తీసుకొచ్చారంటూ కాంగ్రెస్ నేత సచిన్ పైలెట్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

అయితే.. ఈ ఆర్డినెన్స్‌కు కేంద్ర మంత్రి పి.పి.చౌదరి మద్దతు తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఇటువంటి చట్టం అవసరం చాలా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

**ఆర్డినెన్స్ ఏమిటంటే..**

న్యాయమూర్తులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులపై అవినీతి ఆరోపణలకు సంబంధించిన విచారణ జరిపేందుకు ప్రభుత్వం నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలంటూ రాజస్థాన్ ప్రభుత్వం ఓ ఆర్డినెన్స్‌ను తీసుకొచ్చింది. సెప్టెంబరు 7న ఈ ఆర్డినెన్స్‌ను జారీ చేశారు. దీని ప్రకారం అధికారులు, ప్రజాప్రతినిధులకు వ్యతిరేకంగా న్యాయస్థానంలో కేసులు వేయడాన్ని నేరంగా పరిగణిస్తారు. దానికి సంబంధించిన వార్తలను మీడియాలో ప్రసారం చేసిన పాత్రికేయులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆర్డినెన్స్‌లో పేర్కొన్నారు. నిబంధనలను అతిక్రమించిన మీడియా యాజమాన్యాలు, పాత్రికేయులకు రెండు సంవత్సరాల పాటు జైలు శిక్షను విధించే అవకాశం కూడా ఉంది.

## హిమాచల్ తీర్పు

తెలిపారు. కానీ సహజంగానే సీఎం వీరభద్ర సింగ్‌కు, సీఎం అభ్యర్థిని ప్రకటించని బీజేపీకి మధ్య ముఖాముఖీ పోటీ జరుగనున్నదని చెప్పారు. వీరభద్ర సింగ్ తన తనయుడిగా విక్రమాదిత్య సింగ్ (28)ను ప్రస్తుతం తాను ప్రాతినిధ్యం వహిస్తున్న సిమ్లా రూరల్ స్థానం నుంచి అభ్యర్థిగా, తన రాజకీయ వారసుడిగా ప్రకటించనున్నారు. గత ఐదేళ్లుగా హిమాచల్ ప్రదేశ్ యువజన కాంగ్రెస్‌లో చురుకైన పాత్ర పోషిస్తూ వచ్చిన విక్రమాదిత్య సింగ్.. ప్రభుత్వ కీలక విధాన నిర్ణయాల్లోనూ భాగస్వామి అయ్యారు.

## నవంబరుకల్లా ముసాయిదా ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలి

అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విశాఖ జిల్లాలో నర్సీపట్నం, యలమంచిలి పురపాలక సంఘాల పరిధిలో ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం ముమ్మరంగా జరుగుతుందని, నిర్ణీత గడువులోపే పూర్తవుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల అధికారికి తెలిపారు. శ్రీకాకుళం మునిసిపల్ కమిషనర్ శోభ, ఏజెసి రజనీకాంత్, విజయనగరం డిఆర్ఓ రాజ్‌కుమార్, విశాఖపట్నం డిఆర్ఓ చంద్రశేఖర్ రెడ్డి తదితరులతో పాటు నర్సీపట్నం, యలమంచిలి, పలాస, ఇచ్ఛాపురం, రాజాం, పాలకొండ, ఆముదాలవలస, పార్వతీపురం, బొబ్బిలి, సాలూరు, తదితర మునిసిపాలిటీల కమిషనర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## శిక్షణతో సమర్థత పెరుగుతుంది

రంగారావు తెలిపారు. సోమవారం పామ్ బీచ్ హోటల్‌నందు గనుల శాఖలో పని చేయుచున్న శ్రీకాకుళం, విజయనగరం, తూర్పు గోదావరి జిల్లాలకు చెందిన అధికారులకు, సిబ్బందికి సంస్థాగత అభివృద్ధిలో నాయకత్వం అనే అంశంపై నిర్వహించిన ఒక రోజు శిక్షణా కార్యక్రమానికి మంత్రి హాజరైనారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రానికి అధిక ఆదాయాన్ని సమకూర్చే శాఖల్లో గనుల శాఖ ప్రధానమైనదని, ఈ శాఖలో పని చేసే వారికి వత్తిళ్లు కూడా అధికంగా వుంటాయని, దీనిని అధిగమించడానికి రాష్ట్ర వ్యాప్తంగా శాఖాపరమైన శిక్షణతో పాటు, మూర్తిమత్వ అభివృద్ధికి శిక్షణనివ్వడం జరుగుతోంది అన్నారు. ఇందులో భాగంగా తొలి దశలో నాలుగు జిల్లాలను ఎంపిక చేశామని, తదుపరి మిగిలిన జిల్లాలకు శిక్షణ వుంటుందని అన్నారు. కార్యాలయాల్లో మెరుగైన పని తీరును ప్రదర్శిస్తూ పని చేసే చోటనే కాక ఇంటి వద్ద కూడా ఆనందంగా గడిపేలా ఈ శిక్షణలోని అంశాలు వుంటాయని పేర్కొన్నారు. గనుల శాఖ సెక్రటరీ శ్రీధర్ మాట్లాడుతూ నిపుణులు అందించే ఈ శిక్షణతో విధి నిర్వహణపై నిబద్ధత ఏర్పడుతుందని, ఆత్మ విశ్వాసం కలిగి ఆనందంగా పని చేయగలుగుతారని అన్నారు. డాక్టర్ వర్లు రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు. శాఖపరంగా ఎదర్కొనే వత్తిళ్ళను, సవాళ్లను సానుకూలంగా ఎలా పరిష్కరించుకోవాలో వివరించారు. వ్యక్తిత్వ అభివృద్ధిపై అనేక ఉదాహరణలతో ఆసక్తిని కలిగేలా ఉద్యోగులకు బోధించారు. శిక్షణ ఆద్యంతం సందేశాత్మకంగా, ఆహ్లాదంగా, ఆనందంగా సాగింది. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం జిల్లా గనుల శాఖ జె.డి. పుల్లయ్య, డిడి, ఎడి జీవీవీఎస్ చౌదరి, నాలుగు జిల్లాల అధికారులు, సిబ్బంది హాజరైనారు.

**సామాన్యునికి భారంగా మారకూడదనే ఉచిత ఇసుకః మంత్రి సుజయ్‌కృష్ణ**

ఇసుక సామాన్యునికి భారం కాకూడదనే ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందజేస్తుందని గనుల శాఖ మంత్రి సుజయకృష్ణ రంగారావు తెలిపారు. సోమవారం హోటల్ పామ్‌బీచ్ నందు పాత్రికేయులతో మంత్రి మాట్లాడుతూ ఇసుక సరఫరా పారదర్శకంగా జరిగేందుకు జిల్లా స్థాయిలో కమిటీలను నియమించడం జరిగందన్నారు. ఇసుక రవాణా ఖర్చు, లోడింగ్ ఛార్జీలను నిర్దిష్టంగా అమలుచేయడం జరుగుతోందని, అంతకు మించి వసూలు చేసే వారిపై చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

డయల్ యువర్ కమిషనర్‌కు

## 11 ఫిర్యాదులు

విశాఖపట్నం: జి.వి.యం.సి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ (నెంబరు 1800-4250-0009) కార్యక్రమానికి 11 ఫిర్యాదులు అందాయి. అదనపు కమిషనర్ (ఫైనాన్స్) ఎస్ ఎస్ వర్మ డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి హాజరై పలువురి ఫోన్ కాల్స్‌కు సమాధానం చెప్పారు. రెండవ జోన్‌కు రెండు, మూడవ జోన్‌కు నాలుగు, ఐదవ జోన్‌కు నాలుగు ఫిర్యాదులందాయి.


శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామివారి దేవస్థానం.. సింహాచలం..
విశాఖపట్నం జిల్లా, ఆంధ్రప్రదేశ్ : ఫోన్ నెం. 0891-2764949
వెబ్‌సైటు: www.simhachalamdevasthanam.net
ఇ-మెయిల్: endow-eosvlnsd@gov.in, jc eo simhachalam@yahoo.co.in

ఇ-ప్రొక్యూర్‌మెంటు టెండరు ప్రకటన
ఆర్.సి.నెం ఇ1/1622/2017 తేది. 22.10.2017

1. కొండపై కారు పార్కింగ్ ఏరియా నుండి గజపతి సత్రము వరకు పుట్‌పాత్ మరియు కెర్బ్‌వాలు నిర్మాణము చేయు పని రూ. 7,22,365.00లు
2. కొండపై పాదాలమ్మ మరియు బంగారమ్మ దేవాలయముల వద్ద సి.సి ఫ్లోరింగ్ చేయు పని రూ. 9,48,646

పై పనులకు www.tender.apeprocurement.gov.in ద్వారా టెండర్లు పిలువడమైనది.
వెబ్‌సైటు: www.simhachalamdevasthanam.net

సం/- కె. రామచంద్రమోహన్
కార్యనిర్వహణాధికారి







# అన్యమత ప్రచారాన్ని ఒప్పుకోను

- ధనికులు, పేదలు అందరూ జరుపుకునే పండుగ నాగుల చవితి పర్వదినం
- పల్లెల్లో ఈ పండుగ విశిష్టత ఎక్కువ
- దేవాలయ భూములు అన్యాక్రాంతాన్ని సహించను
- శారదాపీఠాన్ని ఉత్తమ స్థానానికి ఎదిగిస్తా
- శారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి










పెందుర్తిః నాగుల చవితి దేశంలో విశిష్టమైన పండగ. ఈ పండగను పేద, మధ్య, ఉన్నత తరగతి ప్రజలందరూ సమోన్నత స్థానంలో నిర్వహించుకుంటారు. నాగుల చవితిరోజున నాకు ఈ బౌతిక శరీరాన్ని నాకు రూపకల్పన చేసి ఈ భూమిమీద పుట్టించినందుకు భగవంతునికి శతకోటి నమస్కారములు అని షణ్మత స్థాపనాచార్య జగద్గురు శంకరాచార్య విశాఖ శ్రీ శారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి వారు పేర్కొన్నారు. సోమవారం నాగుల చవితి పర్వదినం సందర్భంగా శారదా పీఠంలో మహాస్వామికి జన్మదిన వేడుకలను పీఠం సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి అనుగ్రహ భాషణం గావిస్తూ నాగుల చవితి విశిష్టతను గూర్చి భక్తులకు వివరించారు. కులాలకు అతీతంగా ఈ పండగను నిర్వహించడం దీని ప్రత్యేకత అన్నారు. బీద, బడుగు, ధనిక, సామాన్య వర్గాల ప్రజలందరూ నాగేంద్రుని అతి భక్తి శ్రద్ధలతో పూజిస్తారు. నాగుపాము ప్రతి మనిషిలోని వెన్నుపాములోని కుండలినీ శక్తికి ప్రతీక అన్నారు. కుండలిని శక్తిని ప్రచోదనం చేసి ధాన్యం చేస్తే భగవద్దర్శనమయినట్లేనని స్వామీజీ పేర్కొన్నారు. నాగుల చవితి రోజున భగవంతుడు నాకు ఈ శరీరాన్ని ప్రసాదించడం ఇంత గొప్ప శారదాపీఠానికి పీఠాధిపతిగా భగవంతుడు నన్ను నియమించడం, నా తరువాత ఉత్తరాధికారిగా మా బాలస్వామి నియామకం జరగడం మిక్కిలి హర్షణీయం అని స్వామీజీ పేర్కొన్నారు. నా శరీరానికి ఇప్పటికి 55 సంవత్సరాలు పూర్తయ్యాయని అన్నారు. తరువాత జీవితం అమ్మ ఒడి మా బాలస్వామి బడి అన్నారు స్వామీజీ అసలు ఈ విశాఖ శారదాపీఠాన్ని సమోన్నత స్థానానికి ఎదగడానికి మా ధర్మాధికారి కామేశ్వర శర్మ, ఆస్థాన పండితులు కృష్ణ శర్మ, నేనంటే ప్రాణమిచ్చే బొగ్గు శ్రీను, సుసర్ల మూర్తి, ద్రోణంరాజు రవి, మా కమిటీ సభ్యులైన రొబ్బి శ్రీనివాస్, సుబ్బారావు, నరసింహారెడ్డి తదితరులంతా విశాఖ శ్రీ శారదా పీఠం తరపున ప్రజలకోసం ఎన్నో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ ఉన్నత స్థానానికి సాగిపోయేలా కృషి చేస్తున్నారని అన్నారు. అంతా గొప్పగా ప్రజలకు ఈ పీఠాన్ని మరింత చేరువ చేసేందుకు ఎన్నెన్నో సేవా కార్యక్రమాలు చేసేందుకు ఆ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నా తల్లి ఆ చదువులు తల్లి నన్ను నడిపించే శ్రీ శారదా అమ్మవారి అనుగ్రహం ఉండాలి అని ఆ తల్లిని స్మరించుకుని వేడుకుంటున్నానని పేర్కొన్నారు. నరసింహారెడ్డి ఈ ఆశ్రమానికి రావడం ఎంతో ఆనందదాయకంగా ఉందని అన్నారు. మా విశాఖ శ్రీ శారదాపీఠానికి ఆస్థాన గజల్ గాయకులు శ్రీనివాస్‌కి ప్రజలందరికీ మంచి జరగాలని, భగవంతుని కృప ఉండాలని ఆశీర్వదిస్తూ స్వామీజీ అనుగ్రహ భాషణం ముగించారు.


ఈ సందర్భంగా స్వామి వారి ఆశీస్సులు పొందడానికి విచ్చేసిన కేంద్ర బిజెపి అధికార ప్రతినిధి జివిఎల్ నరసింహారావు మాట్లాడుతూ స్వామి వారిని రుషీకేష్‌లో పవిత్ర గంగా నదీ తీరాన దర్శించుకోవడం మరలా ఆయన జన్మదినోత్సవం సందర్భంగా స్వామి వారి ఆశీస్సులు తీసుకోవడం నా పూర్వ జన్మసుకృతమని అంటూ స్వామి వారిని కలిసిన ప్రతీసారి ఏదో ఒక అద్భుతం జరుగుతోందని అన్నారు.

గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణకు ఈ కలియుగంలో దైవాంస సంభూతులుగా మా స్వామీజీ అవతరించారని ఎంతో ఉద్వేగంగా భక్తుల హర్షాతిరేకాల మధ్య చెప్పారు.

శారదాపీఠంలో ఉదయం గో పూజతో మొదలైన స్వామీజీ జన్మదినోత్సవం పీఠ ప్రాంగణంలో గల సకల దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తరువాత శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి పంచామృతాభిషేకాలు గావించారు. తదుపరి పీఠంలోగల మేథా దక్షిణామూర్తి మందిరంలో శ్రీ చరణులకు ట్రస్టీలు, శిష్యులు, భక్తులు పాదపూజ గావించారు. ఆ తరువాత బిక్షావందనం సమర్పించారు. పీఠ ప్రాంగణంలో పేదలకు వస్త్రదానం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శారదా పీఠం ఉత్తర పీఠాధిపతి బాలస్వామి(కిరణ్‌కుమార్ శర్మ), పీఠం ధర్మాధికారి కామేశ్వర శర్మ, పీఠం ప్రధానర్చకులు కృష్ణ శర్మ, వేద పండితులు, వేద విద్యార్థులు మరియు భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వచనం పొందారు.

## మహాస్వామి జన్మదినం భక్త కోటికి పర్వదినం


















# విజయభాను సంపాదకీయం

## ఆట షురూ!

ఇటీవల ఒకవైపు సౌదీ అరేబియాను ఎగేసిన అమెరికా అనతికాలంలోనే ఖతార్‌కు ఆయుధాలను అమ్ముకున్నది. త్వరలో అమెరికా అధ్యక్షు డు ట్రంప్ పన్నెండు రోజుల పాటు ఐదు దేశాల పర్యటనలో భాగంగా చైనా కూడా సందర్శించనున్నారు. వన్‌బెల్ట్ వన్‌రోడ్‌పై సమావేశాన్ని భారత్ బహిష్కరిస్తే, అమెరికా మాత్రం తమ బృందాన్ని పంపింది. అమెరికా విదేశాంగ మంత్రి రెక్స్ టిలర్‌సన్ ఇటీవల భారత్‌తో సంబంధ బాంధవ్యాలపై వ్యూహాత్మక, అంతర్జాతీయ అధ్యయనాల కేంద్రం మేధోబృందాన్ని ఉద్దేశించి చేసిన ప్రసంగం అత్యంత కీలకమైనది. ఈ ప్రసంగం భవిష్యత్తులో అమెరికా ఆసియా విధానానికి, ఇండో పసిఫిక్ ప్రాంతంలో అనుసరించే వ్యూహానికి దిక్సూచి వంటిది. అఫ్ఘానిస్థాన్ సంక్షోభం మొదలుకొని వన్‌బెల్ట్ వన్ రోడ్ వంటి అనేక అంశాలపై అమెరికా విధానానికి ప్రాతిపదికను ఇస్తున్నది. రాబోయే రోజుల్లో అమెరికా పశ్చిమ తీరం మొదలుకొని హిందు మహా సముద్ర జలాల వరకు చైనా విసిరే సవాలుకు దీటుగా భారత్‌ను ఉపయోగించుకుంటామని అమెరికా విదేశాంగ మం త్రి నిర్ద్వంద్వంగా తన ప్రసంగం ద్వారా స్పష్టం చేశారు. టిలర్‌సన్ వెల్లడించిన విధానం కొత్తదేమీ కాదు. ట్రంప్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత కూడా అనేక సందర్భాలలో స్పష్టంగా వివరించినదే. ట్రంప్ స్వయంగా గత ఆగస్ట్‌లో దక్షిణాసియా విధానాన్ని వెల్లడించారు. అయితే టిలర్‌సన్ ఈ ప్రసంగం చేసిన సందర్భం, చెప్పిన తీరు గమనార్హమైనది. టిలర్‌సన్ చైనా వ్యవహరిస్తున్న తీరును తీవ్రంగా తప్పు పట్టారు. భారత్‌తో వందేండ్ల దోస్తీకి బాట వేసుకుంటున్నామని తెలిపారు. చైనాకు వ్యతిరేకంగా భారత్‌ను ఉపయోగించుకుంటామని నిష్కర్షగా చెప్పారు. టిలర్‌సన్ ప్రసంగం తరువాత అమెరికా విదేశాంగ శాఖ అధికారి మరింత వివరణ ఇస్తూ, ఈ ప్రసంగాన్ని ప్రపంచమంతా వింటుందని కూడా అన్నారు. భారత్‌తో తాము నెలకొల్పుకోబో యే అనుబంధాన్ని అమెరికా ఘంటాపథంగా చెప్పదలచుకున్నది. చైనా వంటి కొన్ని దేశాలకు ఇది హెచ్చరిక, మిత్రదేశాలకు సూచన. చైనాను తాము ఎందుకు వ్యతిరేకిస్తున్నదీ, ఎందుకు భారత్‌ను అక్కున చేర్చుకుంటున్నదీ టిలర్‌సన్ సందేహాతీతంగా స్పష్టం చేశారు. దశాబ్దాల పాటు తాము చైనాకు మద్దతు ఇచ్చామ ని, భారత్‌కు తోడ్పడ్డామనీ, కానీ రెండు దేశాలూ వేర్వేరు విధాలుగా ఎదిగాయని ఆయన వివరించారు. భారత్ వంటి దేశాలు నియమబద్ధ విధానాలను పాటిస్తూ ఉంటూ, చైనా మాత్రం అంతర్జాతీయ నియమబద్ధ వ్యవస్థకు భంగకరంగా వ్యవహరిస్తున్నదని టిలర్‌సన్ ఆరోపించా రు. చైనా తన పెట్టుబడులతో ఇతర దేశాల సార్వభౌమత్వానికి ముప్పు తెస్తున్నదనీ, దానికి తిప్పికొట్టాలని అమెరికా భావిస్తున్నది. ఇందుకోసం రెండు నెలల కిందటే ఆసియాలోని కొన్ని దేశాలతో సంప్రదింపులు జరిపింది. దీనికి కొనసాగంపుగానే టిలర్‌సన్ ప్రసంగం ఉన్నది. జపాన్, ఆస్ట్రేలియా, భారత్‌తో కలిసి నాలుగుదేశాల కూటమిని ఏర్పాటు చేయాలని అమెరికా భావిస్తున్నది. భారత్‌తో సం బంధాలను నాటకీయంగా గాఢతరం చేసుకుంటామని, ఇందులో సైనిక రంగం కూడా ఉందని టిలర్‌సన్ అంటున్నారు. నమ్మకమైన మిత్ర దేశాలకు మాత్రమే అందజేసే అత్యాధునిక పరిజ్ఞానంతో చేసిన ఆయుధ సామాగ్రిని భారత్‌కు సరఫరా చేస్తామని ఆయన ఆయన తమ ప్రసంగంలో వివరించా రు. ఇవాళ అంతర్జాతీయ పరిస్థితి అత్యంత అనిశ్చితంగా ఉందనే విషయం గుర్తు చేస్తూ, ఈ పరిస్థితులలో భారత్‌కు ఒక నమ్మదగిన భాగస్వామి కావాలె. అటువంటి భాగస్వామ్య దేశమే అమెరి కా అని టిలర్‌సన్ సూచించారు. రెండు దేశాలకు ఒకే విలువలు ఉన్నాయి, ప్రపంచ సుస్థిరత, శాంతి సౌభాగ్యాల విషయంలో రెండు దేశాల దృక్పథాలు ఒక్కటే అని ఆయన వివరించారు. రెండు దేశాల మైత్రి అమెరికాకే కాదు, భారత్‌కూ అవసరమే అని టిలర్‌సన్ వివరించారు. ఆర్థి క, సాంస్కృతిక, దౌత్య, భద్రతాపరమైన రంగాలలో రెండు దేశాలు ఉమ్మడిగా వ్యవహరించాలని అమెరికా భారత్‌కు సూచిస్తున్నది. టిలర్‌సన్ తన విదేశాంగ పర్యటనలలో భాగంగా వచ్చేవారం పాకిస్థాన్ మీదుగా భారత్ సందర్శిస్తున్నారు. టిలర్‌సన్ పర్యటన సందర్భంగా చర్చానీయాంశాల కోసం భారత్‌లో యంత్రాంగం సమాయత్తం కావలసి ఉన్నది. టిలర్‌సన్ ప్రసంగం ద్వారా అమెరికా భారత్‌తో మైత్రి విషయమై కావాలనే చాటింపు వేసి చెప్పింది. అయితే భారత్ వైఖరి ఏ విధంగా ఉండాలనేది మన దేశ వ్యూహకర్తలు చర్చించుకోవలసి ఉన్నది. భారత్ ఒకప్పుడు సోవియెట్ యూనియన్‌తో ఎట్లా చెలిమి చేసిందో, ఇప్పుడు అమెరికాకు అంత దగ్గరగా మారిందనేది స్పష్టం. అయితే టిలర్‌సన్ చెప్పినట్టు అంతర్జాతీయ పరిస్థితి అత్యంత సంక్లిష్టంగా ఉన్నది. మారిన పరిస్థితికి అనుగుణంగా మన దేశం దౌత్యనీతిని అలవరుచుకోవాలె.

## ఘనంగా శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి జన్మదిన వేడుకలు



గాజువాక: దయాళ్‌నగర్ శ్రీశ్రీశ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో ఆలయ ధర్మకర్తలు తిప్పల అరుణ చినఅప్పారావు ఆద్వర్యంలో శారదా ఫీఠాధిపతి శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. తొలుత సాయినాధునికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. స్వామీజి చిత్రపటానికి పూలమాలలను వేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా తిప్పల చిన అప్పారావు మాట్లాడుతూ స్వామి వారు నిత్యం లోక కళ్యాణార్ధం యజ్ఞ, యాగాదులు నిర్వహిస్తూ విశాఖ ప్రాంతం సుఖ, శాంతి, సౌభాగ్యాలతో ప్రజలు బాగుండాలని కోరే మహెూన్నత వ్యక్తి అని కొనియాడారు. హిందువుల పండగైన నాగుల చవితి రోజున స్వామి వారి జన్మదిన వేడుకలను జరుపుకోవడం అదృష్టమని అన్నారు. జన్మదినం పురస్కరించుకొని సాయి భజన మండలి సభ్యులకు దుస్తులను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టీలు యన్.వై.నాయుడు, తిప్పల నితేష్, ఆలయ అర్చకులు నాగబాబు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రముఖ సినీ నటుడు ప్రభాస్ జన్మదిన వేడుకలు




గాజువాక: పారిశ్రామిక ప్రాంతం గాజువాకలో 997డార్లింగ్ యూత్ ఆద్వర్యంలో ప్రముఖ చిత్ర కథానాయకుడు, యంగ్ రెబల్‌స్టార్ ప్రభాస్ 37వ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. జన్మదినాన్ని పురస్కరించుకొని డిజైర్ సొసైటీ, స్ఫూర్తి సంస్థలలోని ఆనాద బాలలకు బోజనం ఏర్పాటును చేసారు. అనంతరం పండ్లును పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా ఉత్తరాంధ్ర ప్రభాష్ ఫ్యాన్స్ అషోసియోషన్ అధ్యక్షుడు కళ్ళిపల్లి శ్రీనివాస్ రాజు, సాయిలు పాల్గొని వారి చేతులుమీదుగా అనాధ పిల్లల సమక్షంలో భారీ కేక్‌ను కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువ హీరో ప్రభాష్ నిండూ నూరేళ్ళ జీవించాలని, అనేక పాత్రలను పోషించి అభిమానులను ప్రేక్షకులను మెప్పించాలని, చలన చిత్ర పరిశ్రమలో మంచి గుర్తింపు ఉండేవిధంగా ప్రభాష్ నటించాలని కోరారు. ప్రభాష్ పిలుపు మేరకు అభిమానులు అనాధపిల్లలకు సహాయ సహకారాలందించాలన్నారు. అంతే కాకుండా రక్త దాన శిభిరాలను ఏర్పాటు చేసి ప్రజలకు ఉపయోగ పడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభాష్ అభిమానులు బాబి, సతీష్, సాయి, చందు, రామకృష్ణ, గిరి, మురళి, హరి, దేవా, పృద్వి, ఆజాద్, సురేష్; బాషా, గణష్, తదితరు పాల్గొన్నారు.



నాగులచవితి సందర్భంగా పొట్టలో పాలు పోసి పూజలు చేస్తున్న ఏయూ వీసీ ప్రొఫెసర్ నాగేశ్వరరావు దంపతులు

## సమకవి సమయం

### 'పెళ్లి చూపులు'

మనసు పడ్డాను గాని
మగువను గెలువలేకపోయా!
మనసు నిండా కొలువైపోయె
వాట్సాప్‌లో ఫోటో చూశాను గాని
అనుకున్న వేళకు పెళ్లిచూపులకు చేరలేకపోయా!
మేనత్త కొడుకునా నేను
ఏమౌతానని నేను!
కుమ్మరకుండను ఎంతమందైనా!
వాగిస్తారట
ఎవరికి దక్కాలో వారికే దక్కుతుందని
వచ్చేవారికి కాదనకుండా చూపిస్తారట... ॥మనసు॥
వారాలు - వర్జాలు
శూన్యమాసాలంటూ;
జాప్యమైయింది కొంత
సెలవులు దొరకక జాప్యమైయింది
మరికొంత
మంచిరోజులని
ఎక్కి, ఎక్కి పెళ్లిచూపులకై
విమానములో వస్తే;
మరి రావద్దు
ఎదో సంబంధం నలుగుతుందన్న వార్త... ॥మనసు॥
ఓడిపోయె మేఘమా!
ఉరుములేందుకే;
ఏడ్వలేని ఏడ్పు ఏడ్పు కాదే;
నవ్వలేని నవ్వు నవ్వు కాదే;
పెళ్లి పీతల మీద పెళ్లిలులే తప్పిపోతున్నాయే
అంత దానికోసం చింత ఎందుకే మనసా!
మనసు సంచలనమే కాదా! వాచీ ముళ్ళులా!
రంజులాంటి రంభ ఉందిగా!
అది తప్పితే;
వెన్నెల లాంటి -ఊర్వశి ఉందిగా!
అది తప్పితే;
మత్తెకించే - మేనక ఉందిగా!
అది తప్పితే;
మేనమామ కూతురు- త్రిలోత్తమ ఉందిగా!
సంజాయించుకున్నా!... ॥మనసు॥

...కవితా రచన
ఎల్.సిద్ధూ
సెల్ నెం: 7702977293

## పంచాంగం

మాసం : కార్తీక శు. పంచమి పూర్తి;
జేష్ఠ సా.4.23; రా.వ.1.15ల 3.01

మంగళవారం
24-10-2017

**మేషం** : భాగస్వామికుల మధ్య కొత్త విషయాలు చర్చకు వస్తాయి. **వృషభం** : స్త్రీలకు తల, మెడ, నడుము, నరాలకు సంబంధించిన చికాకులు ఎదుర్కొనక తప్పదు. రావలసిన ధనం సకాలంలో అందుట వలన పొదుపు దిశగా మీ ఆలోచన లుంటాయి. వృత్తి వ్యాపారులకు శ్రమాధిక్యత మినహా ఆశించినంత పురోభివృద్ధి ఉండదు. **మిథునం** :విద్యార్ధులకు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో మంచి గుర్తింపు లభిస్తుంది. కోర్టు వ్యవహారాలు, మీ పాత సమస్యలు పరిష్కార దిశగా సాగుతాయి. స్త్రీలకు స్వీయ ఆర్జన పట్ల ఆసక్తి అందుకు తగిన ప్రోత్సాహం లభిస్తాయి. బంధుమిత్రుల రాకపోకలు కుటుంబీకులతో ఉల్లాసంగా గడుస్తుంది. **కర్కాటకం** : ఉపాధ్యాయులకు విద్యార్ధుల పట్ల ఓర్పు, నేర్పు వ్యవహరించ వలసివస్తుంది. యాదృచ్ఛికంగా ఒక పుణ్యక్షేత్రం సందర్శిస్తారు. **సింహం** : మొక్కుబడులు తీర్చుకోవాలనే మీ సంకల్పం నెర వేరుతుంది. రిప్రజెంటేటివ్‌లు, కొబ్బరి పండ్లు, పూలు కూరగాయలు, చిరు వ్యాపా రులకు లాభదాయకంగా ఉంటుంది. బంధువుల నుంచి ఒత్తిడి, మొహమాటాలు ఎదుర్కొంటారు. ఎదుటివారిని అతిగా విశ్వసించటం మంచిది కాదని గమనించండి.. **కన్య** : నిరు ద్యోగులకు ఇంటర్వ్యూల్లో ఏకాగ్రత ముఖ్యం. హోటల్, కేటరింగ్ రంగాలవారికి లాభదాయకంగా ఉంటుంది. ముఖ్యమైన వ్యవహారాల్లో ఎదుటివారిని సలహా అడగడం మంచిదని గమనించండి. మీ జీవిత భాగస్వామి సలహా పాటించి లబ్ధి పొందుతారు. **తుల** : విందులు, దైవ పుణ్యకార్యాల్లో పాల్గొంటారు. స్త్రీలు దైవ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. **వృశ్చికం** : ప్రైవేట్ సంస్థలలోని వారికి విదేశాలు వెళ్ళే అవకాశం లభిస్తుంది. స్త్రీలు విలువైన వస్తువులు చేజార్చుకునే ఆస్కారం ఉంది. ప్రముఖుల సహకారంతో మీ సమస్య పరిష్కారమవుతాయి. ఇళ్ల స్థలాలు, పొలాల అమ్మకంలో పునరాలోచన మంచిది. **ధనుస్సు** : విద్యార్థులు ఉపాధ్యాయులతో ఏకీభవించలేకపోతారు. పెద్దల ఆరోగ్యం గురించి ఆందోళన చెందుతారు. వహించండి. **మకరం** : చిన్నచూపు చూసిన వారే మీ ఔన్నత్యాన్ని గుర్తిస్తారు. **కుంభం** :నూతన ప్రదేశ సందర్శనలు ఉల్లాసా న్నిస్తాయి. సాహస కృత్యాలకు, వాదోపవాదాలకు ఇది సమయం కాదని గమనించండి. **మీనం** :వ్యాపారాభివృద్ధికి అహర్నిలు శ్రమిస్తారు. ఖర్చులు, చెల్లింపులలో ఏకాగ్రత వహిం చండి. అర్ధాంతరంగా నిలిపి వేసిన పునః ప్రారంభ మవుతాయి.పెద్దల ఆరోగ్యం గురించి ఆందోళన కలిగిస్తుంది.

# భక్తుల పాలిట పెన్నిధి కర్మన్‌ఘాట్ ఆంజనేయస్వామి

శ్రీఆంజనేయస్వామి భక్తులపాలిట పెన్నిధి. నిత్యం రామ ధ్యానంలో వుండే ఆయనను స్మరిస్తే అన్ని రకాల భూత, ప్రేత, పిశాచ భయాలను పోగొడతాడు. ధ్యానముద్రలో స్వయంభువుగా వెలిసిన శ్రీ ఆంజనేయస్వామి అవతరించిన క్షేత్రమే హైదరాబాద్‌లోని కర్మన్‌ఘాట్ ఆలయం. వందల ఏళ్ల నుంచి భక్తులను దీవిస్తూ ధ్యానముద్రలో వున్న అంజ నాసుతుని దర్శనాన్ని చేసుకుంటే అన్ని రకాలుగా మంచి ఫలితాలు లభిస్తాయి.

ముఖ్యంగా సంతానం లేనివారు స్వామిని దర్శించి నిండుమనస్సుతో ప్రార్థిస్తే సంతానం కలుగుతుందని పెద్దలు చెబుతారు.

రెండో ప్రతాపరుద్రునికి దర్శనం..

క్రీ.శ. 1148లో కాకతీయ సామ్రాజ్యాన్ని పరిపాలించే రెండో ప్రతాపరుద్రుడు వేటాడుతూ అలసి ఇక్కడ ఒక రాయిపై విశ్రమిస్తాడు. కాసేపటికి అతనికి పులి గాండ్రింపు శబ్దాలు వినిపించడంతో అప్రమత్తుడై విల్లంబులు ధరించి అక్కడకు వెళుతాడు.

అక్కడ ఏమి కనిపించకపోవడంతో తిరిగి రాయి వద్దకు వస్తాడు. మళ్లీ పులి గాండ్రింపు వినరావడంతో తిరిగి గాలిస్తాడు. అప్పుడు కూడా ఎలాంటి జంతువు కనిపించలేదు. అదే సమయంలో రామశబ్దం రావడంతో చేతులు జోడించి ఆ అద ృశ్యమూర్తిని ప్రార్థిస్తాడు. ధ్యానం చేస్తే దర్శనమిస్తానని ఆ మూర్తి స్వరం వినిపిస్తుంది. దీంతో రాజు అక్కడ ఏకాగ్రతతో ధ్యానం చేస్తాడు. కొద్దిసేపటికి ఇక లే నాయనా అంటూ స్వరం వినిపించడంతో రాజు కళ్లు తెరిచి ఆ శబ్దం వచ్చిన చోట వెతకగా ధ్యానాంజ నేయస్వామి విగ్రహం లభ్యమైంది.

పరమానందభరితుడ్కెన రాజు ఆ విగ్రహానికి పూజలు చేసి కోటకు తిరిగి వెళ్లిపోతాడు. ఆ రాత్రి కలలో స్వామివారు అతనికి ప్రత్యక్షమై తనకు ఆలయం నిర్మించమని ఆదేశిస్తారు. స్వామి అనుజ్ఞ ప్రకారం ఆలయాన్ని నిర్మించినట్టు చారిత్రక ఆధారాలు తెలుపుతున్నాయి. స్వామివారిని అనంతరం కాకతీయ రాజులందరూ ఇష్టదైవంగా పూజించడంతో క్షేత్ర మహిమ అన్ని ప్రాంతాలకు వ్యాపించడంతో భక్తులు వేల సంఖ్యలో స్వామి దర్శనానికి వచ్చేవారు.

స్వామివారే హెచ్చరించారు..

17వ శతాబ్దంలో గోల్కొండ సామ్రాజ్యాన్ని మొగల్ పాలకుడు ఔరంగజేబ్ స్వాధీనం చేసుకున్నాడు. అతని సైన్యంలోని కొందరు ధ్యానాంజనేయస్వామి ఆలయం వద్దకు చేరుకొని ఆలయాన్ని ధ్వంసం చేసేందుకు యత్నించారు. అయితే స్వామి దివ్యశక్తితో వారు విజయం సాధించలేకపోయారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఔరంగజేబ్

### సంకీర్తన

స్వయంగా దాడికి దిగాడు. ఈ క్రమంలో ఆలయం వద్దకు చేరుకోగా ఆలయం నుంచి పెద్ద స్వరంతో 'మందిర్ తోడ్‌నా హైతో పహలె తుమ్ కరో మన్‌ఘట్'(ఆలయాన్ని ధ్వంసం చేయాలనుకుంటే మనస్సును గట్టిగా చేసుకో) అని పలికింది. దీంతో ఔరంగజేబ్ తనకు కనపడమని కోరగా తాటిచెట్టు కంటే ఎత్తైన రూపం కనిపించడంతో అతను భీతిల్లి వెనుదిరిగాడు. కరో మన్‌ఘట్ అన్న పేరే కర్మన్‌ఘాట్‌గా మారింది.

నిత్యపూజలు

స్వామివారి ఆలయంలో నిత్యపూజలు జరుగు తుంటాయి. రోజూ వందలాది మంది భక్తులు స్వామి వారి దర్శనం కోసం వస్తుంటారు. ఈ ఆలయ ప్రాంగణంలో పలు ఉపాలయాలను నిర్మించారు.

ప్రశాంతమైన వాతా వరణంలో వుండే ఆలయంలో స్వామివారి మూలవిరాట్ విగ్రహాన్ని దర్శించుకుంటే



మనసుకు ప్రశాంతత చేకూరు తుంది. కొత్తగా కొనుగోలు చేసిన మోటార్ వాహనాలకు ఇక్కడ పూజ చేయిం చడం సంప్రదాయం. నిత్యం అనేక వాహనాలకు శకట పూజ జరుగుతుంది.

ఇలా చేరుకోవచ్చు

హైదరాబాద్ నగరంలోని ఇన్నర్ రింగ్‌రోడ్డు సమీపంలో ఆలయం వుంది.

దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్‌ల నుంచి చేరుకోవచ్చు.

మీర్‌పేట్, జిల్లెల్లగూడ, నాదర్‌గుల్, ఆర్.ఎన్.రెడ్డినగర్...తదితర శివారు ప్రాంతాలకు వెళ్లే సిటీ సర్వీసులు కర్మన్‌ఘాట్ మీదుగానే వెళుతాయి.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

# ఘనంగా నాగులచవితి వేడుకలు


చమ్మచింతలో పుట్టలో పాలు పోస్తున్న దృశ్యం

నాతవరం : దీపావళి తర్వాత వచ్చే నాగుల చవతి పండుగను భక్తులు అత్యంత ఘనంగా జరుపుకున్నారు. ఈ నాగులచవితి పండుగ కార్తీక మాసంలో మొదటి పండుగగా వస్తుంది. ఉదయాన్నే తలస్నానం చేసి నువ్వులు బెల్లం కలిపిన చిమిడితో పాటు ప్రకృతి ఫలం అయిన తాటిగుంజుతో పాటు పుట్టలో నాగేంద్రునికి గుడ్లు, పాలు పోసి పుట్టకు ప్రదక్షణలు చేసి చల్లగా చూడాలని మొక్కుల తీర్చుకున్నారు. ఈ నాగులచవితి చేసుకోవడం వల్ల నాగదోషాలు పోయి అష్ట ఐశ్వర్యాలు కలుగుతాయనే నమ్మకంతో హిందువులు ఈ పండుగను అత్యంత వైభవంగా జరుపుకుంటారు. పెద్దలతో పాటు పిల్లలు కూడా ఏమి తినకుండా పుట్టలో నాగేంద్రునికి పాలు పోసిన తర్వాతే తింటారు.

**రావికమతం** : రావికమతం మండలంలో నాగులచవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని కొత్తకోట, మేడివాడ, అర్జాపురం తదితర గ్రామాల్లో భక్తులు పుట్టల వద్ద నాగేంద్రునికి పాలు, గుడ్లు వేసి మొక్కులు తీర్చుకున్నారు. కార్తీక మాస ప్రారంభంలో మొదటి పండుగ కావడంతో ఈ పండుగను అత్యంత ఘనంగా నిర్వహించారు.

# నాగేంద్రుడిని పూజలో మంత్రి అయ్యన్న




నర్సీపట్నం : రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు నర్సీపట్నంలో నాగులచవితి వేడుకల్లో పాల్గొన్నారు. సమీపంలో గల పొలాల్లోకి వెళ్లి నాగేంద్రునికి పాలు, గుడ్లు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు సతీమణి పద్మావతి, నర్సీపట్నం మున్సిపల్ చైర్ పర్సన్ అనిత, వైస్ చైర్మన్ సన్యాసిపాత్రుడు, అయ్యన్న కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### చురుకుగా డైరెక్టు పంపింగ్ స్కీం పనులు


కొత్తవలస: ఈ మండలం, కాపరుపల్లి పంచాయితీ శివారు పెదరావుపల్లి గ్రామంలో రక్షిత మంచినీటి పథకం - డైరెక్టు పంపింగ్ పథకం పనులు చురుకుగా సాగుతున్నాయి. ఇటీవల జరిగిన ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో గ్రామస్తులు కోరిన వెంటనే ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి హామీ ఇచ్చి నిధులు మంజూరీ చేయడంతో శరవేగంతో పనులు ప్రారంభించారు.

# త్రాగు నీరు లేక గిరిజనుల ఇబ్బందులు



అనంతగిరి : మండలంలోని బొర్రా పంచాయతీలో గల కొయిట గుడ గ్రామములో త్రాగటానికి మంచినీరు లేక గిరిజనులు చాలా ఇబ్బందులు పడుచున్నారు అధికారులకు ఎన్నిసార్లు మొర పెట్టుకున్నా ఉపయోగం లేకుండా పోతుంది. గ్రామంలో గల గిరిజన మహిళలు చాలాదూరం వెళ్ళి మంచినీరు తెచ్చుకోవలసి వస్తుంది కనుక ఇప్పటికైనా అధికారులు స్పందించి కొయిటగుడ గ్రామమునకు త్రాగునీరు ఇప్పించుటకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా గిరిజన మహిళలు కోరుతున్నారు.


# ప్రజా ఫిర్యాదులను పరిష్కరించేందుకు తక్షణమే చర్యలు



విజయనగరం: జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి.పాలరాజు పోమవారం నాడు ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' ను నిర్వహించారు. ఈ వ్యధ విభాగంకు జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. జిల్లా ఎస్పీ ఈ ఫిర్యాదులను స్వయంగా స్వీకరించి, ఫిర్యాదుదారులతో మాట్లాడి, ఫిర్యాదు అంశంలను స్వయంగా పరిశీలించి, వాటిని పరిష్కరించేందుకు, వాటిపై చర్యలు చేపట్టేందుకు సదరు ఫిర్యాదులను సంబంధిత పోలీసు అదికారులకు పంపినారు. వాటిలో స్థానిక పట్టణం ధర్మపురికి చెందిన జిల్లేల శ్రీనివాసరావు సిరిగుడి పైడి రాజు వద్దఆటోను అద్దెకు తీసుకోగా, అటోలో ఎటిఎం కార్డు, బ్యాంకు పుస్తకం వదిలేసానని డెంకాడ పోలీసు స్టేషనులో తనపై తప్పుడు ఫిర్యాదు చేసినట్లు, న్యాయం చెయ్యాల్సిందిగా ఎస్పీని కోరినారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన ఎస్పీ భోగాపురం సిఐను పూర్తిస్థాయిలో విచారణ చెయ్యాల్సిందిగాను, వాస్తవాలను తనకు నివేదించాల్సింది గాను, న్యాయం చేయాల్సిందిగానిఉ ఆదేశించారు. స్థానిక పట్టణంకు చెందిన సునీతకు గురునాయుడు అనే వ్యక్తితో వివాహం జరిగినట్లు, ఇప్పుడు తన భర్త వేరే ఆమెతో సంబంధం పెట్టుకొని తనను వేధిస్తున్నట్లు, బెదిరిస్తున్నట్లు న్యాయం చెయ్యాల్సిందిగా ఎస్పీకి ఫిర్యాదు చేసారు.

ఈ ఫిర్యాదుపై స్పందించిన ఎస్పీ మహిళా పిఎస్ డిఎస్పీని ఇరువర్గాల వారికి కౌన్సిలింగు నిర్వహించాల్సిందిగా ఆదేశించారు. ఫిర్యాదుల విభాగంకు వచ్చే ఫిర్యాదులను జిల్లా ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించి, వాటిపై తక్షణం స్పందించాలని, వాటి పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను తనకు వెంటనే వివేదించాలని జిల్లా ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు.

# పూడికల తొలగింపు



భీమునిపట్నం : భీమిలీ జోన్ కార్యాలయంలో ఉన్న 19వ వార్డు మెయిన్‌రోడ్డులో గల కాలువ వర్షం పడితే నీరు రోడ్డు మీద నుంచి పారడం వల్ల రోడ్డులు పాడైపోవడం, అలాగే ఆ నీరు వల్ల దోమలు ఎక్కువగా వుండటంతో ఆ పరిసరాలలో నివసించే వారికి ఇబ్బంది కలుగుతుంది. ఇకమీదట ఇబ్బంది కలగకుండా వుండటం కోసం ఆ రోడ్డులో వున్న కాలువలలో వున్న పూడికలను శానిటేషన్ ఇన్స్పెక్టర్ కె.రవి, జోనల్ సిబ్బంది చేత పూడికలను తొలగించారు.

### మంచినీటి వసతికి, సిసి రోడ్లుకి నిధులు మంజూరు చేస్తా ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి

కొత్తవలస: రాజపాత్రునిపాలెం గ్రామానికి డైరెక్టు పంపింగు ద్వారా మంచినీటి వసతికి, సిసి రోడ్లుకి నిధులు మంజూరీ చేస్తామని ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి హామి ఇచ్చారు. ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో భాగంగా మండల తెలుగు యువత నాయకులు లెంక శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ప్రతి ఇంటింటికి వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కొత్తవలస గ్రామ పంచాయితీ సర్పంచ్‌గా మేము అధికాంలో లేనందున కొన్ని పనులు జరగలేదని, మీ గ్రామంలో అన్ని సమస్యలు పరిష్కారానికి తగినన్ని నిధులు ఇచ్చి అభివృద్ధి చేస్తామని తెలిపారు.

# ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి కృషి




విజయనగరం: నాణ్యమైన వైద్యం, విద్యను అందించి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్ కుమార్ ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం జిల్లా కలక్టర్లు, వివిధ శాఖల శాఖాధిపతులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. నైపుణ్యాభివృద్ధి, గ్రామీణాభివృద్ధి, హౌసింగ్, వ్యవసాయం, పంట ఋణాలు, మైక్రో ఇరిగేషన్, హార్టికల్చర్, మీసేవ, స్వచ్ఛాంధ్రప్రదేశ్, రహదారుల నిర్మాణాలు తదితర అంశాలపై సమీక్షించి జిల్లాల పనితీరు సూచికలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018 మార్చి నాఇకి స్వచ్ఛాంధ్రప్రదేశ్ సాధించాలని సూచించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో 1.50 లక్షల మరుగుదోడ్ల నిర్మాణాలు ప్రారంభించామని చెప్పారు. రూ.25 కోట్లతో సిసి రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించామని చెప్పారు. ఫారంపాండ్స్, సిసి రోడ్ల నిర్మాణాల లక్ష్యాలను అధిగమించామని చెప్పారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కూలీల వేతనాలు పెంచాడానికి మేట్లకు శిక్షణ ఇచ్చామని చెప్పారు. ఈ సమావేశంలో జాయింట్ కలక్టర్ శ్రీకేష్ లత్కర్, జెసి-2, కె.నాగేశ్వరరావు, జెడ్పీ సిఇఓ టి.వెంకటేశ్వరరావు, సిపిఓ విజయలక్ష్మి, డిఆర్‌డిఎ పిడి కె.సునీల్ రాజ్‌కుమార్, హౌసింగ్ పిడి రమణమూర్తి, ఐటిడిఎ ఎపిఓ వి.ఎస్.ప్రభాకరరావు, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు నారాయణుడు, జిల్లా పంచాయితీ అధికారి సత్య నారాయణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి పద్మజ, గ్రామీణ నీటిసరఫరా విభాగం ఎస్.ఇ, ఎస్.వి.రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కరాటే బెల్టులు ప్రదానం

కొత్తవలస: ఈ మండలం, అప్పన్నపాలెం వద్దగల జిందాల్ భారతి పాఠశాల ఆవరణలో బకినోవా మార్షల్ ఆర్ట్స్ అకాడమి (ఓమా) ఆధ్వర్యంలో విద్యార్థులకు బెల్టు గ్రెడింగ్ టెస్టులు జరిగాయి. ఓమా ప్రధాన ఎగ్జామినర్ జి.కనకరావు 113 మంది విద్యార్థులకు టెస్టులు నిర్వహించారు. కరాటే మాష్టార్ కర్రి సూర్యనూకరాజు ఆధ్వర్యంలో బెల్టు టెస్టులు జరిగాయి. ఈ టెస్టులలో అమరావతి, అబాస్, శ్రీదేవి, సెంచూరియన్ మండల పరిషత్ ప్రాధమిక పాఠశాలల నుంచి బెల్టు టెస్టులకు విద్యార్థులు పాల్గొన్నారు. వీరందరికి రాష్ట్ర పరిశీలకులు జి.కనకరావు బెల్టులు, ధృవ పత్రాలు అందజేసారు.

# భక్తిశ్రద్ధలతో నాగులచవితి ఉత్సవాలు



కొత్తవలస: మండలంలో నాగుల చవితి ఉత్సవాలు ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. సోమవారం ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి ఎల్.కోటలో కుటుంబాలుగా పుట్టలో పాలు, గుడ్లు, నువ్వుండలు, తంగీడిపూలు, తాటి టెంకెలతో, పూజా సామాగ్రితో పూజలు నిర్వహించారు. తెల్లవారింటికీ తల స్నానాలు చేసి పుట్టలు శుభ్రం చేసి గ్రామీణ ప్రాంత ప్రజలు అత్యంత భక్తి శ్రద్దలతో పుట్టలో పాలు పోసి పూజలు నిర్వహించారు. కొత్తవలస పట్టణ ప్రాంతంలో పుట్టలు దొరక్క ప్రజలు సుమార ప్రాంతాలకు వెళ్ళి నానా అవస్థలు పడారు. ఆదివారం సాయంత్రం కొత్తవలస మార్కెట్ భక్తులతో కిటకిటలాడింది. నాగులచవితి సంబందించి టవల్, పంచా, ప్రమిదలు, తాటి టెంకలు, తంగీడు పూలు, పూజసామాగ్రి అమ్మకాలు విపరీతంగా సాగాయి. పెందుర్తి, విశాఖపట్నం ప్రాంతాల నుంచి వచ్చి సామాగ్రి కొనుగోలు చేసారు. అత్యంత భక్తి శ్రద్దలతో నాగులచవితి ఉత్సవాలు ప్రజలు నిర్వహించారు.

# మీ కోసం కార్యక్రమంలో వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్

**- మీ కోసం వినతులను జిల్లా అధికారులు త్వరితగతిన పరిష్కరించాలి**
**- జిల్లా కలెక్టర్ వివేక్‌యాదవ్**



విజయనగరం: ప్రతీ సోమవారం విజయనగరం జిల్లా కలెక్టర్ ఆడిటోరియంలో నిర్వహిస్తున్న మీ కోసం(ప్రజావాణి) కార్యక్రమానికి ప్రజలు నుండి విశేష స్పందన లభిస్తోంది. మీ కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జిల్లా కలెక్టర్ వివేక్‌యాదవ్ పదవీ బాధ్యతలు చేపట్టిన నుండి డయల్ యువర్ కలెక్టర్, మీ కోసం కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నారు. నాగుల చవితి పండుగ సందర్భంగా సోమవారం డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం రద్దు చేశారు. సోమవారం మీ కోసం కార్యక్రమం యధావిధిగా నిర్వహించారు. మీ కోసం కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు వచ్చి తమ వినతులను జిల్లా యంత్రాంగానికి అందజేశారు. కలెక్టర్ ఆడిటోరియంలో జరిగిన మీ కోసం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వివేక్‌యాదవ్, జాయింట్ కలెక్టర్ శ్రీ కేష్ లత్కర్, జాయింట్ కలెక్టర్-2 కె.నాగేశ్వరరావు స్వయంగా పాల్గొని పలు ప్రాంతాల నుండి వచ్చిన వారి నుండి వినతులను స్వీకరించారు. మీ కోసం కార్యక్రమంలో గృహాలు, రేషన్‌కార్డులు, రెవెన్యూ అంశాలు, భూవివాదాలు, మరుగుదొడ్లు, వ్యవసాయ, ఉపాధి హామీ, జాబ్ కార్డులు జారీ, వృద్ధాప్య, వికలాంగ పింఛన్ల మంజూరు, రుణాలు మంజూరు, ఇతర సమస్యలకు సంబంధించిన విజ్ఞాపనలపై పరిష్కారానికి జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు వెంట వెంటనే ఆదేశాలు జారీ చేశారు. మీ కోసం కార్యక్రమంలో వచ్చిన వినతులను జిల్లా అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించార. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఇవో వెంకటేశ్వరరావు, రమణమూర్తి, లీలావతి, డా.సింహాచలం, లక్ష్మీనారాయణ, డి.రమేష్, శ్రీనివాసరావు, సునీల్ రాజ్‌కుమార్, రామచంద్రరావు, రాజు, ఎ.ఇ.రాబర్ట్స్, అరుణకుమారి, లక్ష్మణరావు, డా.పద్మజ, డా.ఉషశ్రీ, పెద్దిరాజు, విభిన్న ప్రతిభావంతులు, జీవన్‌బాబు, కనకమహాలక్ష్మీ, గురవయ్య, ఎస్.ఇ.రమణమూర్తి, డిపిఒ సత్యనారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలపై నియోజకవర్గ స్థాయి సమీక్షలకు శ్రీకారం

**- నేడు పార్వతీపురంలో నాలుగు నియోజకవర్గాల సమీక్ష**
**- హాజరు కానున్న జిల్లా కలెక్టర్, ఇతర జిల్లా అధికారులు**



విజయనగరం : జిల్లాలో ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో అమలుపై పరిశీలనచేసి వాటిని మరింత త్వరితంగా అమలుచేసే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో సమీక్షలకు శ్రీకారం చుడుతున్నారు. పార్వతీపురంలో మంగళవారం యీ డివిజనులోని నాలుగు నియోజకవర్గాల సమీక్షతో ఈ కార్యక్రమానికి ప్రారంభి స్తున్నారు. మండల స్థాయి వరకే కాకుండా గ్రామస్థాయిలో కార్యక్రమాల అమలుపై కలెక్టర్ సమీక్షించనున్నారు. నియోజకవర్గ సమావేశాలకు మండల స్థాయి అధికారులతో పాటు గ్రామసస్థాయి అధికారులను కూడా పిలుస్తున్నారు. వారిని కూడా పథకాల అమలులో బాధ్యులను చేసి వారికి కూడా ఆయా పథకాల అమలులో లక్ష్యాలను నిర్దేశిస్తారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, మరుగుదొడ్ల నిర్మాణం, ఉపాధిహామీ పథకం నిధులతో చేపట్టే పనులు, వైద్య ఆరోగ్య సేవలు, గృహనిర్మాణం, ప్రజావినతుల పరిష్కారం, ఈ-ఆఫీస్, మహిళా శిశు సంక్షేమం, సంక్షేమశాఖలకు సంబంధించి అమలు జరుగుతున్న పథకాలపై సమీక్షించనున్నారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ సోమవారం గ్రీవెన్సుల స్వీకరణ సందర్భంగా వెల్లడించారు. పార్వతీపురం డివిజనుకు సంబంధించిన సమావేశాలన్నీ 24న ఉదయం నుండి సాయంత్రం వరకు ఐటిడిఎ సమావేశ మందిరంలో నిర్వహిస్తారు. విజయనగరం డివిజను పరిధి నియోజకవర్గ సమావేశాలు 25, 26 తేదీల్లో కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహిస్తారు.

24న ఉదయం 10 గంటలకు పార్వతీపురంలోని ఐటిడిఏ సమావేశ మందిరంలో బొబ్బిలి నియోజకవర్గ సమీక్షతో యీ సమావేశాలు ప్రారంభమవుతాయి. 12 గంటలకు కురుపాం నియోజకవర్గంపై సమీక్ష ఉంటుంది. మధ్యాహ్నం 3 గం.లకు సాలూరు, సాయంత్రం 5 గం.లకు పార్వతీపురం నియోజకవర్గ సమీక్షలు నిర్వహిస్తారు.

25న ఉదయం జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున మరుగుదొడ్ల నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నందున ఆ రోజు ఉదయం సమీక్షలు నిర్వహించడం లేదు. మధ్యాహ్నం 4.00 గంటలకు విజయనగరం నియోజకవర్గ సమీక్ష కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో వుంటుంది.

26న ఉదయం 10 గంటలకు చీపురుపల్లి, 12 గంటలకు నెల్లిమర్ల, మధ్యాహ్నం 3 గం.లకు గజపతినగరం, సాయంత్రం 5.00 గంటలకు ఎస్.కోట నియోజకవర్గ సమీక్షలు వుంటాయని తెలిపారు.

**జిల్లాలో 25న 50 వేల మరుగుదొడ్ల నిర్మాణానికి శ్రీకారం**

స్వచ్ఛ విజయనగరం సాధనలో భాగంగా జిల్లాలో ఉద్యమరీతిలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నట్టు జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ చెప్పారు. ఈనెల 25న బుధవారం జిల్లా వ్యాప్తంగా 50 వేల మరుగుదొడ్ల నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నామని, మరుగుదొడ్లు లేని కుటుంబాలన్నీ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ ఉద్యమంలో పాల్గొనాలని కోరారు. జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు ఇందులో పాల్గొని స్వచ్ఛ విజయనగరం సాధనకోసం తమ వంతు సహకారం అందించాలని కోరారు.

**In the Hon'ble Court of the I Additional Senior Civil Judge At : Visakhapatnam.**
**O.S.648/2014**
**Between:**
**Rashtriya Chemicals Fertilizer Limited Rep.by its Marketing Manager and Power of Attorney Holder Sri.Narendra Kumar Mishra ...Plaintiff**
**And**
**M/s.Durga Devi Fertilizers and General Merchant & Another ...Defendants**
**NOTICE**
**To,**
**Defendant No.1 :**
**M/s.Durga Devi Fertilizers and General Merchant, Rep.by its Proprietor, Sri.Adireddy Rama Krishna, S/o.Late Appala Naidu, Resident of Sabbavaram, Anakapalli Road, Visakhapatnam.**
**Defendant No.2 :**
**Sri.Adireddy Rama Krishna, S/o.Late Appala Naidu, Proprietor M/s.Durga Devi Fertilizers and General Merchant, Resident of Sabbavaram, Anakapalli Road, Visakhapatnam.**
Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of an amount with subsequent interests and other reliefs and the same stands posted to **27-10-2017** for your appearance. On that day you are personally or through Advocate attend before the above mentioned Hon'ble Court at **10:30 A.M,** failing which the matter will be heard and determined in your absence exparte as per law.
**K.V.RAMA MURTHY**
**K. NARASIMHA MURTHY**
**Advocates, Visakhapatnam.**

# గణిత పరీక్షల్లో రింగురోడ్డు నారాయణస్కూల్ విద్యార్థుల ప్రతిభ



విజయనగరం : గణిత పోటీల ద్వారా విద్యార్థుల మేథస్సు పెరుగుతుందని, మరింత చురుగ్గా ఉంటారని రింగురోడ్డు నారాయణ స్కూల్ డీన్ శేషు అన్నారు. సోమవారం ఉదయం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థులలో పోటీతత్వం పెరగడంకోసం గణిత పరీక్షలు రాసేలా ప్రోత్సహించాలని అన్నారు. జాతీయ స్థాయిలో గణిత ఉపాధ్యాయుల కమిటీ ఏర్పాటు చేసిన గణిత పోటీల్లో తమ పాఠశాల నుండి అర్హత సాధించి రెండవ లెవెల్‌కు చేరుకున్న 24 మంది విద్యార్థులను ఆయన అభినందించి, ప్రశంసాపత్రాలను అందచేసారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రిన్సిపల్ ఎస్ చంద్రమౌళి, వైస్ ప్రిన్సిపల్ ఎస్ గిరిజా ప్రసన్న, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అద్భుత భిన్నత్వ ఏకత్వ సిద్ధాంతం

## ఉత్సాహంగా క్విజ్ పోటీలు

ఒంగోలు : 120 కోట్ల మంది ప్రజలతో.. విభిన్న సామాజిక వర్గాలు, భాషలు, జీవన సంస్కృతులతో ప్రపంచంలో మరెక్కడా కాని అద్భుతమైన భిన్నత్వ- ఏకత్వ సిద్ధాంతంతో ప్రపంచాభివృద్ధిలో శరవేగంగా దూసుకువెళుతున్న భారతదేశం గురించి ప్రతి విద్యార్థి, యువత క్షుణ్ణంగా తెలుసుకోవాల్సిన అవసరం ఉందని భారత్ వికాస్ పరిషత్తు(బీవీపీ) జాతీయ నిర్వహణ కార్యదర్శి సురేష్‌జైన్(ఢిల్లీ) కోరారు. ఆదివారం అంజయ్య రోడ్డు ఏకేవీకే డిగ్రీ కళాశాల ఆవరణలో స్థానిక శాఖ నిర్వహణలో జరిగిన 13 జిల్లాల విద్యార్థుల విజ్ఞాన పోటీ భారత్- కో- జానో(భారత దేశం గురించి తెలుసుకో) అన్న కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశం గురించి విద్యార్థులకు బాల్యంలోనే అవగాహన ఏర్పడితే అవినీతి రహిత, దేశభక్తి సహిత సమాజ నిర్మాణానికి పునాది పడినట్లే అన్నారు. ప్రపంచంలోనే అత్యున్నత సహనశీలమైన భారతావనిలోని త్యాగ ధనులు, పోరాట యోధులు, వైజ్ఞానికవేత్తలతోపాటు ఎన్నో సంస్కృతుల గురించి పూర్తిస్థాయిలో జ్ఞానం సాధించాలని ఆకాంక్షించారు.

విజేతలకు బహుమతులు అందించి అభినందించారు. బీవీపీ స్థానిక శాఖ అధ్యక్షుడు బెజవాడ చక్రవర్తి సదస్సుకు సంధానకర్తగా వ్యవహరించారు.

బీవీపీ దక్షిణ భారత కార్యదర్శి డి.పురుషోత్తమశాస్త్రి, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జీవీడీ ప్రసాదరావు, రావూరి నారాయణ, లయన్స్ ఉమెన్ సిటిజన్స్ అధ్యక్షురాలు మేడికొండ రచన, న్యాయవాది బండారు లక్ష్మీనారాయణ, జల వనరులశాఖ డీఈ వీరయ్య, డాక్టర్ వెంకటేశ్వర్లు, ఏకేవీకే కళాశాల ఉపాధ్యక్షుడు సి.వి.రామకృష్ణారావు ప్రసంగించారు. సేవలందిస్తున్న పలువురికి సన్మానాలు చేశారు.

# పోలియోపై రోటరీ స్మార్ట్‌సిటీ వినూత్నప్రచారం



కాకినాడ : పోలియోమహ్మారి భారినుండి చిన్నారులను కాపాడేందుకు అంతర్జాతీయ రోటరీ ఆధ్వర్యంలో జరుగుతున్న పల్స్‌పోలియో కార్యక్రమం విజయ వంతం చేయడానికి రోటరీ స్మార్ట్‌సిటి క్లబ్ నడుంబిగించింది. క్లబ్ అధ్యక్షులు రవి ఇన్‌ఫోటెక్ అధినేత వాకచర్లరవి ఆధ్వర్యంలో నగరంలో పలు ముఖ్యకూడళ్ళందు భారీ హోర్డింగులను ఏర్పాటుచేసింది. ప్రపంచం నుండి పోలియో మహ్మారిని ప్రాలదోలడానికి మరో మూడు సంవత్సరాలపాటు పల్స్‌పోలియో కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహించడం ద్వారా ప్రపపంచంలో రెండు దేశాలందు వ్యాధిలక్షణాలు తగ్గుముఖం పడుతున్నాయని ఆ దేశాల సరిహద్దువున్న ప్రాంతాలలో మరియు దేశాలలో ఈ వ్యాధి తిరిగి రాకుండా వుండేందకు తీసుకుంటున్న చర్యలకు అవసరమైన నిధుల సమీకరణలో రోటరీ పోలియో ఫండ్‌కు సభ్యులతోపాటు సామాజిక సేవాభిలాషులు కూడా తమ ఆర్థిక చేయూతను ఇవ్వాల్సిందిగా ఆయన పిలుపునిచ్చారు. పోలియోతోపాటు ట్రాఫిక్ నియంత్రణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు ప్రమాదాలబారి నుండి కాపాడుకోవడానికి హెల్మెట్లవినియోగంపైన కూడా ఈ ప్రచార కార్యక్రమాన్ని క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టామని చెప్పారు. ప్రజల దృష్టికి పోలియో సమస్యను మరింతగా పరిష్కరించేందుకు వారి భాగస్వామ్యాన్ని కోరుతున్నామని ఆయన చెప్పారు. సోమవారం ఉదయం నగరంలో ఏర్పాటుచేసిన హోర్టింగ్‌లను రామారావుపేట, ఆశ్రమ పబ్లిక్‌స్కూల్, డిమార్ట్, గాంధినగరం, ప్రతాప్‌నగర్, జగన్నాథపురంలలో ఏర్పాటుచేసిన వాటిని క్లబ్ సభ్యులతోకలిసి వాకచర్లరవి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో 36వ వార్డు కార్పొరేటర్ సాలగ్రామ లక్ష్మిప్రసన్న, కార్యదర్శి కురెళ్ళ సూర్యనారాయణ, పబ్లిక్ ఇమేజ్ కమిటీ ఛైర్మన్ పరశురామ్, యనమల రవి, అసిస్టెంట్ గవర్నర్ బ్లూస్టార్ రవి, మణికంఠలు పాల్గొన్నారు.

# నాగులచవితి సందర్భంగా సుబ్రహ్మణ్య స్వామిని దర్శించిన భక్తులు

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరంలో వేంచేసిన శ్రీ శ్రీ శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానంలో సోమవారం నాగులచవితి సంధర్బంగా స్వామి వారు వెండికవచంతో దర్శనము ఇచ్చారు. కావున భక్తులు స్వామివారిని దర్శించారు. అదేవిధంగా గ్రామంలోని నాగులచవితి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్తీకమాసము తొలి సోమవారం అదీ శివునికి ప్రీతి కర మైన రోజు కావడంతో భక్తులు ఉదయమే వారికి తోచిన విధంగా భక్తి శ్రద్ధలతో పుట్టలో పాలు, గ్రుడ్లు, చిమ్మిడి, వేసి భక్తులు నాగేంద్రునికి సమర్పించారు.

# జాతీయస్థాయి బేస్‌బాల్‌కు రావులపాలెం విద్యార్థి ఎంపిక



రావులపాలెం : పంజాబ్‌లో నవంబరు 10 నుండి 14 వరకు జరిగే బేస్‌బాల్ జాతీయ స్థాయి పోటీలకు రావులపాలెంకు చెందిన కోట నాగేశ్వరరావు ఎంపికవడంతో ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి సన్మానించారు.

ఈ నెల 16న రాజమహేంద్రవరంలో గల ఆది కవి నన్నయ విశ్వవిద్యాలయంలో జరిగిన బేస్‌బాల్ అంతర కళాశాలల విశ్వ విద్యాలయ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచి ఈ పోటీలకు ఎంపికయ్యాడని, ప్రస్తుతం నాగేశ్వరరావు ముక్తేశ్వరం వై.వి.ఎస్. ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల నందు బి.పి.ఇడి చదువుచున్నాడని ఆయన తెలిపారు. ఈ సందర్భముగా ఎమ్‌పిపి కోట చెల్లయ్య, జెడ్‌పిటిసి సాకా ప్రసన్నకుమార్, వైస్ ఎమ్‌పిపి దండు వెంకట సుబ్రహ్మణ్య వర్మ, కర్రి నాగిరెడ్డి, గొలుగూరి మునిరెడ్డి, జవ్వాది రవిబాబు, పి.డి. బండారు ప్రసాద్, సయ్యపరాజు బాలరాజు తదితరులు నాగేశ్వరరావును అభినందించారు.



భీమిలి బీచ్ రోడ్‌లో తిమ్మాపురం విజ్ఞాన్ స్కూల్ వద్ద రోడ్డు దాటుతుండగా ఇనో వాహనం ఢీకొని గుర్తు తెలియని వక్తి మృతి పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రత్నగిరికి కార్తీక శోభతో పోటెత్తిన భక్తులు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారిని దర్శించుకొనేందుకు కార్తీక మాసం కావడంతో భక్తుల తాకిడి రోజు రోజుకు గణనీయంగా పెరుగుతుంది. దేవస్థానంకు వచ్చే భక్తుల సౌకర్యార్థం అధికారులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేసారు. అలాగే భక్తుల రద్దీ పెరగడంతో ప్రత్యేక క్యులైన్లు ఏర్పాటు చేసారు. కార్తీక సోమవారం మొదటి వారం కావడంతో నాగులచవితి అయినా సరే రత్నగిరిపై భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి వ్రతాలు ఆచరించి దర్శించారు.అలాగే ఆలయ ఈవో ఈరంకి.జగన్నాథం ఛైర్మెన్ ఐవి రోహిత్ లు ఎప్పటికప్పుడు ఏర్పాట్లు పర్యవేక్షణ చేస్తూ భక్తులకు ఇబ్బంది లేకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.

# నకిలీ ఎన్.సి.సి. సర్టిఫికెట్లపై విచారణ జరిపించాలి

కాకినాడ : నకిలీ సర్టిఫికెట్‌లతో మెడికల్ సీట్లు పొందినవిషయంపై విచారణజరిపించి అర్హత కలిగిన వైద్యవిద్యార్థులకు న్యాయం చేయాల్సిందిగా జగన్నాథపురానికి చెందిన వై.సి.పి. నాయకుడు కె. రంగారావు వినతిపత్రంద్వారా సంబంధిత అధికారులతోపాటు జిల్లా కలక్టర్‌ను విజ్ఞప్తిచేసారు. ఇటీవల కార్పొరేటర్‌గా ఎన్నికైన తెలుగుదేశం సీనియర్ నాయకుడు కనుసన్నలలో ఈ భాగవతం జరుగుతోందని అధికారులకు ముందుగా ఫిర్యాదుచేసిన ఏవిధమైన చర్యలు తీసుకోకపోవడం బాధాకరంగా ఉందని చెప్పారు. ఈ వైద్యసీటుల కుంభకోణంతోపాటు పలు విద్యాలయాలలో కూడా సీట్లను సంపాదించిన విషయాలను తాము ప్రస్తావించామని, జిల్లా కలక్టర్ తక్షణమే దీనిపై తగు విచారణ చేయాల్సిందిగా కోరారు. నకిలీ ఎన్.సి.సి. సర్టిఫికెట్ల ద్వారా కోట్లాది రూపాయలు జగన్నాథపురం ప్రాంతానికి చెందిన సీనియర్ కార్పొరేటర్ ఆర్జించారని ఆరోపించారు. ఈ నకిలీబాగోతంలో ఒక పోలీస్ అధికారికూడా మోసపోయిన ఘటనను ఆ వినతిపత్రంలో పేర్కొన్నామని చెప్పారు. వినతిపత్రాలను ఢిల్లీ డిఫెన్స్‌శాఖకు, హైదరాబాద్ కమాండెంట్‌కు, ఆరోగ్యశాఖా ప్రిన్సిపల్ కార్యదర్శికి, డి.ఎమ్.ఇ. అధికారికి ఎన్.టి.ఆర్. హెల్త్ యూనివర్సిటీ అధికారులకు పంపామని ఆయన పేర్కొన్నారు.

# మాతృ భాషలోనే ప్రాథమిక విద్య ఉండాలి

ఒంగోలు : మాతృభాషలోనే ప్రాథమిక విద్య ఉండాల్సిన అవసరం ఉందని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు అన్నారు. యూటీఎఫ్ మున్సిపల్ ఉపాధ్యాయుల జిల్లా సదస్సు ఒంగోలులో జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీనివాసరావు మాట్లా డుతూ సెకండరీ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్య మానికి సమాంతరంగా తెలుగు మాధ్యమం ఉండాలన్నారు. సీసీఈ విధానం సమూలంగా మార్చాలని, మున్సిపల్ ఉపాధ్యాయులకు పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. మార్కాపురం యూపీ పాఠశాలకు ఎస్ఏ పోస్టులు కేటాయించాలన్నారు.

సమావేశంలో రమణారెడ్డి, వీరాంజనేయులు, వీరారెడ్డి, బాషా, రవి, చినస్వామి, ప్రసాదు తదితరలు పాల్గొన్నారు.

# బోయ వాల్మీకి, వడ్డెరలను ఎస్టీలో చేర్చే కుట్రలను తిప్పికొడదాం - గిరిజన సంఘం పిలుపు



విశాఖపట్నం : తెలుగుదేశం ప్రభుత్వం తన ఎన్నికల మెనిఫెస్టోలో బోయ వాల్మీకి, వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేరుస్తానని వాగ్దానం చేసింది. ఎస్టీ జాబితాలో చేర్పింపుకు అర్హతలేని వీరిని ఎస్టీ జాబితాలో చేర్పింపుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రను వ్యతిరేకించాలని గిరిజనులు, గిరిజసంఘాల మేధావులకు గిరిజన సంఘం కోరుతుంది.

ఎన్‌పిఆర్ భవన్‌లో గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.అప్పలనర్స, రాష్ట్ర ఉపాధ్యక్షులు కొలక లక్ష్మణమూర్తితో కలిసి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మిడియం బాబురావు విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ బోయ వాల్మీకి, వడ్డెర కులాలు రాష్ట్ర జనాభాలో సుమారు 50 లక్షల మంది వున్నారని వారిని ఎస్టీ జాబితాలో చేర్పిస్తే రాష్ట్రంలో 34 గిరిజన తెగలు తీవ్ర అన్యాయానికి గురవుతారన్నారు. రాజకీయ లబ్ధికోసం ప్రాంతాల మధ్య, కులాల మధ్య చిచ్చు పెట్టడం తగదని ప్రభుత్వాన్ని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక అధ్యయన కమిటీని నియమించి ఆ కులాల జీవన స్థితిగతులను అధ్యయనంచేసి శాసనసభలో ఆమోదించి రాష్ట్రపతికి పంపవలసి వుంటుంది. ఎస్టీ జాబితాలో చేర్చే కులాలపై గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాల అధ్యయన మరియు శిక్షణా సంస్థ ( టి.సి.ఆర్..టి.సి) ఒక సమగ్రా నివేదిక రూపొందించేందుకు గిరిజన సలహా మండలిలలో తీర్మానం చేసి అమోదించవలసి వుంటుంది. అటువంటి ప్రయత్నం ఏమిచేయకుండా కేవలం రాజకీయ కారణాలు, ఎన్నికల లబ్ధి దృష్టిలో పెట్టుకొని పై కులాలను ఎస్టీల్లోకి చేరుస్తామనడం వట్టి బూటకం, మోసం. ప్రస్తుతం రాష్ట్రంలో ఎస్టీ జిబితాలో వున్న తెగలు తమ రిజర్వేషన్ పలుచబడిపోతుందనే భయందోళనలో గురి అవుతున్నారన్నారు. గిరిజన సంఘాలు వారిని ఎస్టీలో కలుపరాదని కోరుతూ అనేక ఆందోళన, పోరాటాలు చేస్తున్నారు.

రాజ్యాంగబద్ధంగా ఏర్పాటుచేయవలసిన (గిరిజన సలహా మండలి)ని మూడేళ్ల ఆసల్యంగా ఏర్పాటు చేసారు. షెడ్యూల్డ్ ప్రాంతాలలో అభివృద్ధి పేరుతో గిరిజనులను పెద్దఎత్తున నిరాశ్రయులు చేస్తున్నారు. షెడ్యూల్డ్ భూముల నుండి అటవీ భూముల నుండి గిరిజనులను బలవతంగా నెట్టేస్తున్నారు. మారుమూల ప్రాంతం అభివృద్ధి కావాలని కోరుతున్న వారిపై అక్రమ కేసులు, అరెస్టులు చేసి వేధిస్తున్నారు. సీలేరు పోలీసులు అమాయక గిరిజనులను దారకొండ సెల్‌టవర్ పేల్చివేతలో సంబంధం వున్నట్లు అనుమానంతో 12 మంది గిరిజనులను వేధిస్తున్నారు. గిరిజన సంఘం జి.కెవీధి మండల అధ్యక్షుడు బాకూరు కోటేశ్వరరావును అక్రమంగా అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించారు. దారకొండ ప్రాంతలో పోలీస్ అవుట్ పోస్టు నిర్మాణంతో అభివృద్ధి జరగదని విద్యా, వైద్య సంస్థలు నెలకొల్పాలన్నారు. ప్రభుత్వ తక్షణమే స్పందింది బోయ వాల్మీకి, వడ్డెరను ఎస్టీ జాబితాలో చేర్పింపు ప్రతిపాదనను ఉపసంరించుకోవాలని డిమాండ్ చేశారు.

# బి.ఎస్.రాములు 'సాహిత్య స్వర్ణోత్సవ' కు రచనలు ఆహ్వానం

కాకినాడ : సామాజిక తత్వవేత్త బి.ఎస్. రాములు 50 ఏళ్ళ 'సాహిత్య స్వర్ణోత్సవ సంవత్సరం' సందర్భంగా ఉత్తమ కథ, నవల, దీర్ఘ కవిత-కావ్యం, ఉత్తమ వ్యాసం రచనల పోటీకి చివరి తేది 1 డిసెంబర్, 2017 లోగా పంపాల్సిందిగా విశాల సాహితి అకాడమి కార్యదర్శి సీనియర్ జర్నలిస్ట్ సి.హెచ్.వి. ప్రభాకరరావు ఒక ప్రకటనలో కోరారు. రచనలు పంపేవారు డిటిపి చేసి పంపవచ్చని, దేశంలో ఏ ప్రాంతంనుండైన ఈ పోటీలలో కవులు పాల్గొనవచ్చని అయితే తాము ప్రస్థావించిన విషయానికే లోబడి కవితలు, రచనలు పంపాల్సివుంటుందని ఆయన స్పష్టంచేశారు.

'సాహిత్య జీవిత స్వర్ణోత్సవ సంవత్సరం' సందర్భంగా " ప్రపంచ తెలుగు మహా సభల"ను పురస్కరించుకొని, తెలంగాణ జీవితం, సంస్కృతి, భాష, సామాజిక పరిణామాలను చిత్రించే రచనల పోటీకి ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు.

ఉత్తమ కథకు రూ. 10,116 నగదు బహుమతి. ఐదు కథలకు రూ. 2,116 ప్రోత్సాహక బహుమతులు. పుస్తకం సైజులో పేజీకి ఇరవై-ముప్పయి లైన్లతో, ఎనిమిది పేజీలకు తగ్గకుండా, పన్నెండు పేజీల వరకు ఉండవచ్చుఅని వివరించారు. ఉత్తమ నవలకు రూ. 25,000 నగదు బహుమతి. ఐదు నవలలకు రూ. 5,116 ప్రోత్సాహక బహుమతులు. పుస్తకం సైజులో, స్వాతి, చతుర, ఆంధ్రభూమి మాస పత్రికలలో ప్రచురించే నవల సైజు మించకూడదని పేర్కొన్నారు.

ఉత్తమ దీర్ఘ కవిత-దీర్ఘ కావ్యంకు రూ. 11,116 నగదు బహుమతి. ఐదు దీర్ఘ కవిత, దీర్ఘ కావ్యంలకు రూ. 2,116 ప్రోత్సాహక బహుమతులు. పుస్తకం సైజులో, పేజీకి ఇరవై ఎనిమిది - ముప్పయి లైన్లతో నలబై నుండి ఎనబై పేజీల వరకు ఉండవచ్చుఅని, దీర్ఘ కవితలుగా వచన కవిత, పాట, పద్యం ప్రక్రియలలో పంపవచ్చునని వివరించారు.

ఉత్తమ వ్యాస రచన పోటీ తెలంగాణ ఉద్యమం గురించి చిత్రించిన, కనీసం స్పర్శించిన కథలు, నవలల గురించి వివరించే, సమీక్షించే 'ఉత్తమ వ్యాసం'నకు రూ. 5,116 లు ఐదు ప్రోత్సాహక బహుమతులు రూ. 1,516, తెలంగాణ పాట కవులు, గాయకులు, తెలంగాణ ధూం ధాం, తెలంగాణ ఉద్యమంలో 1995-2014 మధ్య నిర్వహించిన పాత్ర, ప్రాధాన్యత గురించి వివరించే, సమీక్షించే ఉత్తమ వ్యాసానికి రూ. 5,116 లు ఐదు ప్రోత్సాహక బహుమతులు రూ. 1,516 వ్యాసాలు 10-12 పేజీలకు తక్కువ కాకుండా ఉండాలని పేర్కొన్నారు.

రాష్ట్రంలోని 45 మందికి పైగా ఆయా ప్రక్రియలలో న్యాయనిర్ణేతలు. తెలంగాణ సాహిత్య ప్రక్రియలను సుసం పన్నం చేయడమే ఈ పోటీలక్ష్యం. అందువల్ల సకాలంలో అందని ఉగాది సందర్భంగా అర్హమైన రచనలకు విశిష్ఠ బహుమతులు అందజేయాలని సంకల్పంతో ఉన్నామన్నారు.

రచనలు పంపవలసిన చిరునామా: సిహెచ్.వి. ప్రభాకర్‌రావు, కార్యదర్శి, విశాలసాహిత్య అకాడమి, 303 ఎటర్నల్ కృష్ణ, రోడ్ నెం. 4, హరిపురి కాలనీ, కొత్తపేట, హైదరాబాద్-500035, ఫోన్: 9391533339, 8331966987 ఇ-మెయిల్: 1. chvprabhakarrao@gmail.com, 2. bsramulu@gmail.com.

# 200 మందికి ఉచిత హోమియో పరీక్షలు



భీమునిపట్నం : భీమిలి చిన్నబజార్‌లో గల కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్‌వారు నిర్వహించిన ఉచిత హోమియో మెడికల్ క్యాంపుకు సుమారు 200 మందికి ఉచితంగా పరీక్షలు చేసి మందుల పంపిణీచేశారు. ఈ కార్యక్రమాన్ని ఛైర్మన్ కమ్ మేనేజింగ్ ట్రస్టీ కలిగొట్ల శ్రీరామచంద్రమూర్తి, డాక్టర్లు టి. జగన్నాదరావు, ఎస్. మోహన్‌రావు, ఫౌండేషన్ సభ్యులు కలిగొట్ల సూర్యనారాయణమూర్తి, భానోజీరావు, శ్రీనివాసరావు, కె.ఎస్.ఎన్. మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నాగులచవితి వేడుకలు



అచ్యుతాపురం: మండలంలో గల గ్రామాల్లో ప్రజలు నాగులచవితి పండగను సోమవారం భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన అచ్యుతాపురంలో ఆదివారం నుండే నాగులచవితి హడావిడి కనిపించింది. గ్రామాల్లో గల ప్రజలు కుటుంబ సమేతంగా పొలాల్లో ఉన్న పుట్ల వద్దకు వెళ్ళి పుట్టలో పాలు పోసి, గుడ్లు, చిమ్మిడి, తేగలు, చెరకు, ఏదైనా లోహంతో చేసిన సర్పాన్ని పుట్టలో వేసిన అనంతరం భానసంచా కాల్చారు. కొంత మంది పుట్ట దగ్గర కోల్లు కోసి నైవేద్యం పెడతారు.

మత్స్యకార గ్రామమైన పూడిమడకలో కొంత మంది మహిళలు వారం రోజుల మూందు నుంచే అమ్మవారి గృహం వద్ద పళ్ళేల్లో మట్టిపోసి విత్త నాలు జల్లి నాగులచవితి రోజున మొక్కలుగా పెరిగిన పళ్ళేలను పుట్ట వద్ద ఉంచుతారు. మహిళలు ఆ వారం రోజులూ భక్తి శ్రద్దలతో నాగేం ద్రుని కొలుస్తారు. నాగుల చవితితో పాటు తొలి కార్తీక సోమవారం కావడంతో భక్తులు మరింత భక్త శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

# పంచగ్రామాల సమస్యపై పాదయాత్ర

### వైసీపీ నేత అన్నంరెడ్డి అధీప్‌రాజ్



సమావేశంలో మాట్లడుతున్న అధీప్‌రాజ్

సబ్బవరం: పంచగ్రామాల సమస్యపై ఈనెల 27,28,29 తేదీలలో పాదయాత్ర చేస్తున్నామని పెందుర్తి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త అన్నంరెడ్డి అధీప్‌రాజ్ తెలిపారు. మండల కేంద్రంలో వున్న వైసీపీ కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ పంచగ్రామాల సమస్యపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పెందుర్తి ఎమ్మెల్యే ఎన్నికల ముందు ఇచ్చిన హామీని తుంగలో తొక్కేశారన్నారు. పంచగ్రామాల సమస్య పరిష్కారం కోరుతూ గతంలో నేను చేసిన నిరాహార దీక్షను టీడీపీ నేతలు పోలీసులచే దీక్షను భగ్నం చేశారని ఆయన ఆరోపించారు. వందరోజులలో పంచ గ్రామాల సమస్యను పరిష్కారం చేస్తానన్న ముఖ్య మంత్రి ఆ సమస్యను మరిచిన నేతలకు బుద్ధి చెప్పడానికే పాదయాత్ర చేపట్టా మన్నారు. పంచ గ్రామాలైన పురుషోత్తపురం, వెంకటా పురం, పార్లిపాలెం, వేపగుంట, అడవివరం గ్రామాల్లో పాదయాత్ర చేస్తామని బాధితుల ఇంటింటికి వెళ్ళి సంతకాలు సేకరించి ప్రభుత్వ దృష్టికి తీసుకువెళతామన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సెల్ అధ్యక్షులు కొటాన రాము, జిల్లా అధికార ప్రతినిధి వనం అచ్చింనాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు తుంపాల అప్పారావు, టి.శేఖర్, ఎల్.కేశవరావు, పరవాడ వెంకట రమణ, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దైవశక్తిని పూజించాలి

### - ఆధ్యాత్మిక భావం అలవర్చుకోవాలి
### - అంతకాపల్లి సర్పంచ్ చొక్కాకుల గోవింద్



సబ్బవరం: దైవశక్తిని పూజించాలి. అందరూ ఆధ్యాత్మిక భావం అలవర్చుకోవాలని అంతకాపల్లి సర్పంచ్ చొక్కాకుల గోవిందు అన్నారు. మండలంలోని ప్రజలందరూ నాగులచవితి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం దీపావళి తరువాత వచ్చే చవితిని నాగులచవితి పర్వదినంగా పరిగణిస్తారు. కార్తీకమాసంలో ప్రజలందరూ నాగుల చవితి పర్వదినాన్ని అత్యంత భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహిస్తారు. మండలంలోని అంతకాపల్లి సర్పంచ్ చొక్కాకుల గోవిందు కుటుంబ సభ్యులు, బంధు మిత్రులతో ఊరికి దూరంగా వున్న నాగుల పుట్ట వద్దకు చేరుకొని అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు జరిపారు. తమ గ్రామ ప్రజలను చల్లగా చూడాలని నాగేంద్రుని వేడుకుని పూజలు జరిపారు. దైవశక్తిని పూజించాలని, అందరూ ఆధ్యాత్మిక భావం అలవర్చుకోవాలన్నారు. దైవాన్ని నమ్మినప్పుడే మనకు అంతా శుభం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీఎంటర్‌ప్రైజెస్ అధినేత చొక్కాకుల వెంకటరావు సతీమణి లక్ష్మి , చొక్కాకుల జ్యోతమ్మ, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## సెజ్‌లో కనీస వేతనాల చట్టం అమలు చేయాలి




అచ్యుతాపురం: అచ్యుతాపురం సెజ్‌లో గల పరిశ్రమలలో పని చేసే కార్మికులకు కనీస వేతనాల చట్చం అమలు చేయడం లేదని యలమంచిలి నియోజకనవర్గ బారతీయ జనతా పార్టీ కన్వీనర్ రాజాన సన్యాసినాయుడు (బిజెపి నాయుడు) అన్నారు. సోమవారం వేతన సంఘ జాతీయ బోర్డు మెంబరు, విశాఖ ఉత్తర ఎమ్‌ఎల్‌ఎ విష్ణు కుమార్ రాజు సమక్షంలో వేతన సంఘ జాతీయ చైర్మెన్ ఎ.గోవర్ధన్ కలిసి అచ్యుతాపురం సెజ్‌లో గల పరిశ్రమలలో జరుగుతున్న శ్రమ దోపిడీపై ఆయన వినతిపత్రం అందజేసారు. సెజ్‌లో ఒక బ్రాండిక్స్ పరిశ్రమలోనే సుమారు 20,000 కార్మికులు పనిచేస్తున్నారని ఒకొక్కరికీ నెలకు 5,000 నుండి 6,500 మాత్రమే వేతనం ఇస్తున్నారన్నారు. అలాగే సెజ్‌లో గల పరిశ్రమల్లో స్థానికులకు ఉపాది కల్పించకుండా బయట వారిని తీసుకొచ్చి స్థానికులకు మొండి చేయి చూపిస్తున్నారన్నారు. సెజ్‌లో గల పరిశ్రమలలో కనీస వేతనం అమలు చేయకపోగా ఇష్టా రాజ్యంగా వేతనాలు చెల్లిస్తూ శ్రమ దోపిడీ చేస్తున్నారన్నారు. ప్రతీ కార్మికునికీ కనీస వేతనాల చట్టం అమలు చేయాలని వినతిపత్రంలో పేర్కొ న్నారు. వినతిపత్రం అందించిన వారిలో బిజెపి జిల్లా ప్రదాన కార్యదర్శి గొంతిన భక్త సాయిరామ్, పల్లి రాజుబాబు, కూండ్రపు శ్రీను తదితరులు ఉన్నారు.

### ప్రభుత్వ నిబంధనల మేరకు

# కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలి

### - ఆయా సంస్థల్లో కార్మికుల కనిష వేతనాలు చెల్లించకుంటే చర్యలు తప్పవు
### - ఉత్తర నియోజక వర్గం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు



కంచరపాలెం : ప్రభుత్వ నిబంధనల మేరకు కార్మికులకు కనీస వేతనాల చెల్లించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రవేశ పెట్టిన 42% మినిమమ్ వేజెను తక్షణం అమలుచేయాలని ప్రయివేట్ సంస్థలకు ఉత్తర నియోజక వర్గం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు సూచించారు. ఈ మేరకు సోమవారం ఉదయం విశాఖ విమానాశ్రయంలో మినిమమ్ వేజ్ ఎడ్వైజారీ బోర్డ్ చైర్మన్ ఎ.గోవర్ధన్‌తో నిర్వహించిన మినిమమ్ వేజ్ ఎడ్వైసరీ బోర్డు అత్యవసర సమావేశంలో ఎమ్మెల్యే పి.విష్ణు కుమార్ రాజు హాజరై కార్మికుల సమస్యలపై చర్చించారు .

అత్యవసర సమావేశం లో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ .వివిధ ప్రవేట్ రంగాల్లో పని చేస్తున్న కార్మికులకు ఎయిర్ పోర్టు ,డాకియార్డ్ , స్టీల్ ప్లాంట్ కింద స్థాయి సిబ్బందికి కేంద్ర ప్రభుత్వం జి ఓ ప్రకారం వేతనములు చెల్లించాలన్నారు .కార్మికులకు ఈ ఏస్ ఐపిఎఫ్ సదుపాయాలు కల్పించాలని పేర్కొన్నారు. ఎవరికయినా ప్రవేట్ రంగములో పనిచేస్తున్న కార్మికులకు జిఓ ప్రకారం గుత్తిదారు వేతనములు ఇవ్వకపోయినా సబ్బందిత సిబ్బందికి తెలియపరచాలని వారుకూడా స్పందించక పోతే నేరుగా తనకు పిర్యాదు చేసిన గాని కలసిన ఆయా సమస్యలను పరిష్కారిస్తా మన్నారు. అనంతరం విశాఖ విమానాశ్రయములో ఉన్న కార్మికుల వద్దకు నేరుగా వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమములో పార్లమెంట్ కన్వినర్ జిసి .నాయుడు నగర అధ్యక్షుడు బీజేపీ నాగేంద్ర విశాఖ విమానాశ్రయా డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి విమానాశ్రయా సిబ్బంది పాల్గున్నారు

# నాగుల చవితి నాగన్నా... కోర్కెలు తీర్చన్నా...



గాజువాక: నాగుల చవితి నాగన్నా...కోర్కెలు తీర్చన్నా, పాలు పోసాము, నోము నోచాము మము కరుణించి పాలించన్నా అంటూ అత్యంత భక్తి శ్రద్ధలతో భక్తులు నాగుల చవితిని సోమవారం ఘనంగా నిర్వహించారు. పారిశ్రామిక ప్రాంతంలతోని సింధియా, మల్కాపురం, శ్రీహరిపురం, గాజువాక, పెదగంట్యాడ, స్టీల్‌ప్లాంట్, కూర్మన్న పాలెం, అక్కిరెడ్డి పాలెం, అగనంపూడి తదితర ప్రాంతాలలో భక్తులు అత్యంత వైభ వంగా నాగుల చవితి పర్వదినాన్ని నిర్వహించారు. పవిత్ర కార్తీకమాసం తొలి సోమవారం అందులో నాగుల చవితి సందర్భంగా తెల్లవారు జాము నుంచే భక్తులు పెద్ద ఎత్తున పుట్టలకు చేరుకోవడంతో పుట్టలు కిటకిటలాడాయి. భక్తులు తమ ఇష్ట దైవమైన నాగదేవతకు ఇష్టమైనవి పెట్టి అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు చేసారు. పాలు, గ్రుడ్లు, నువ్వులతో కూడిని ప్రసాదం, ప్రత్యేక పువ్వులతో పూజలు నిర్వహించారు. బాణాసంచా కాల్చి సందడి చేసారు. ఈ సందర్బంగా భక్తులు మాట్లాడుతూ నమ్మిన వారి కోర్కెలను తీర్చే నాగదేవతను పూజిస్తే తప్పక శుభం జరుగుతుందని అన్నారు. ఇది భారతీయ సాంసృతికి అద్దంపట్టె పండ గని, ఇది మహిళలు అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించే పర్వదినమని అన్నారు. వార సత్వగా వస్తున్న ఈ వేడు కలో పాల్గొనడం పూర్వ జన్మ సుకృత మని అన్నారు.

# నేడు 2వ జాతీయ బాక్సింగ్ పోటీలు ప్రారంభం



విశాఖపట్నం: విశాఖ స్వచ్ఛభారత్ స్టేడియంలో ఈ నెల 24 నుంచి 30 వరకు జరగనున్న జాతీయ బాక్సింగ్ ఛాంపియన్ పోటీలకు సంబంధించిన మస్కట్ మరియు ప్రామోను తూర్పు కోస్తా రైల్వే డివిజినల్ రైల్వే మేనేజర్ ముకుల్ శరణ్ మాతూర్ ఆవిష్కరించారు. మొత్తం 10 కేటగిరీల్లో బాక్సింగ్‌పోటీలు నిర్వహించనున్నట్లు తూర్పు కోస్తా రైల్వే స్పోర్ట్స్ అధికారి సక్కీర్ హుస్సేన్, సీనియర్ డిపిఓ, ఇతర రైల్వే అధికారుల సమక్షంలో తెలిపారు. 36 వేర్వేరు ఫెడరేషన్ల తరపున 400కు పైగా బాక్సర్లు ఈ పోటీల్లో పాల్గొంటారు.

## రోగులకు ఉచిత నేత్రపరీక్షలు



భీమునిపట్నం : భీమిలీ ఏపి గవర్నమెంట్ ఫించన్ దారుల సంక్షేమ సంఘం నిర్వహించిన నేత్ర తనిఖీ పరీక్షల శిబిరంలో 120 మందికి రోగులకు నేత్ర పరీక్షలు జరిపారు. భీచ్ రోడ్ లో సరస్వతి సమాజంలో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి డాక్టర్లు టెక్నికల్ సిబ్బంది పరీక్షలను నిర్వహించారు. మూడు మండలాలలో వున్న ఫించన్‌దారులు సంక్షేమ సంఘం భీమిలి తాలూకా యూనిట్ అధ్యక్షులు జి.అప్పలనర్సయ్య, కార్యదర్శి సి.ఆనందరావు, కోశాధికారి టి.భీమారావు, సభ్యులు అప్పారావు, పి.లక్ష్మణరావు తదితరులు వున్నారు.

# విజ్ఞాన మండలి యాదవ సంఘం ఎన్నికలలో గులాబీ ప్యానల్‌కే ఘనవిజయం

### -నూతన అధ్యక్షుడిగా వాకాడ వాసు



సింథియా: ఎన్నడూ లేని విధంగా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా, ఉత్కంఠ బరితంగా జరిగిన జీవియంసీ 49వ వార్డు మల్కాపురం విజ్ఞాణమండలి యాదవ సంఘం ఎన్నికలలో గులాబీగుర్తు ప్యానెల్ ఘన విజయం సాధించింది. 36ఓట్ల మెజార్టీతో గులాబీ గుర్తు ప్యానెల్ ఘనవిజయం సాధించిగా, విజ్ఞాణ మండలి యాదవ సంఘం నూతన అధ్యక్షుడిగా వాకాడ వాసు ఎన్నికైయ్యాడు. యాదవ సంఘం కుల పెద్దల సమక్షంలో ఉదయం 9గం. నుంచి ఉత్కంఠభరితంగా ప్రారంభమైన ఎన్నికల పోరు సాయంత్రం 4గం. ముగిసింది. మద్యాహ్నానికే 90శాతం ఓట్లు పోలవగా మిగిలినవి సాయంత్రం 4గం. లోపు పోలైయ్యాయి. అయితే గెలుపుపై ఎవరి ధీమా వారు వ్యక్తం చేసినా చివరకు గులాబీగుర్తు ప్యానెల్‌కే విజయం వరించింది. సుమారు 297 విజ్ఞాణ మండలి యాదవ సంఘం సభ్యులు నమోదు కాగా 294 సభ్యులు మాత్రమే ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం ఓట్లు 294పోలవగా అందులో గులాబీ గుర్తుకు 163 పోలవగా 127 నక్షత్రం గుర్తుకు లభించాయి. మిగిలిన నాలుగు చెల్లనవిగా పరిగణించినట్లు ఎన్నికల అధికారి మురళి ప్రకటించారు. ఫలితాలను ప్రకటించడంతో గులాబీ గుర్తు ప్యానెల్ అభిమానులు, యాదవ యూత్ కేరింతలతో యాదవ వీధులలో సంబరాలు జరుపుకున్నారు. గులాబీ గుర్తు ప్యానెల్ విజయం సాధించడంలో అధ్యక్షుడుగా వాకాడ వాసు, ప్రధాన కార్యదర్శిగా నూనెల కృష్ణ, గౌరవ అధ్యక్షుడుగా నూనెల శ్రీను(ఆర్మీ శ్రీను)ఉపాధ్యక్షుడుగా వాకాడ నూకరాజు, కోశాధికారిగా ఉరుకూటి అచ్చుతరావు, జాయింట్ సెక్రటరీ బర్లనూకరాజుగా రెండేళ్ళు కొన సాగుతారు.

సంఘం అభివృద్ధి, సంక్షేమం కోసం అహర్నిసలు పాటుపడతాం.. విజ్ఞాణ మండలి యాదవ సంఘం ఎన్నికలలో గులాబీ గుర్తు ప్యానెల్ పై పోటీచేసి అఖండ విజయం సాధించి నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన వాకాడ వాసు మాట్లాడుతూ తమ ప్యానెల్ గెలుపు కృషి చేసిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు, కృతజ్ఞతలని తెలిపారు. ముఖ్యంగా నూనెలరాజు, సర్వసిద్దిపైడిబాబు, సర్వసిద్ధి శ్రీనివాసరావు(డిటో), ఉరుకూటి సత్యం, చొప్పరాజు, వాకాడ సన్నీ, యువతకు తదితరులకు కృతజ్ఞతలని తెలిపారు. తనకు యాదవ సంఘం సభ్యులు ఇంతటి అవకాశంమిచ్చినందుకు తనవంతు అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సభ్యుల సహకారంతో సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. రానున్న రెండేళ్ళలో జరిగవలసిన శ్రీకృష్ణజన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా యువతకు, పెద్దలకు నచ్చేవిధంగా నిర్వహిస్తామని, అలాగే గాంధీజీవీదిలో నున్న సభ్యులకు ఎటు వంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించి సంఘం సభ్యుల మెప్పును పొందేవిధంగా నడుచుకుంటామని అన్నారు.

# విపత్తు నిర్వహణ ఎంతో కీలకం
## వీసీ ఆచార్య జి.నాగేశ్వ రావు

ఆంధ్రా యూనివర్శిటీః విపత్తుల నిర్వహణ ఎంతోకీలకమని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. సోమవారం ఉదయం ఏయూ మెటాలర్జీ,ఓషనోగ్రఫీ విభాగంలో రక్షణ రంగ ఉద్యోగులకు విపత్తు నిర్వహణపై శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రక్షణ రంగ ఉద్యోగులు పదవీ విరమణ తరువాత తమకు నచ్చిన రంగంలో స్థిరపడే విధంగా ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఉపకరిస్తాయన్నారు.

ఐఎన్ఎస్ విశ్వకర్మ కమాండింగ్ ఆఫీసర్ కమోడోర్ అజయ్ గులే మాట్లాడుతూ విపత్తుల సమయంలో తగిన సహాయం అందించడానికి రక్షణ రంగాలు ఎల్లవేళలా సంసిద్ధంగా ఉంటాయన్నారు. విపత్తులను ముందుగా గుర్తించడం ఎంతో ప్రధానమన్నారు. ప్రణాళిక చేసుకోవడం, స్పందించడం, పునరుద్ధరణ చేయడం ఎంతో అవశ్యమన్నారు.

# పేలిన జియో ఫోన్!




ముంబై: సంచలనం సృష్టించిన రిలయెన్స్ జియో ఫీచర్ ఫోన్ చార్జింగ్ పెడుతుండగా పేలినట్లు వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి.

ఈ విషయాన్ని ఓ ట్విట్టర్ యూజర్ తన అకౌంట్ ద్వారా వెల్లడించాడు. అయితే ఈ ఘటన జరిగినట్లు తమకు తెలుసని, కావాలనే సదరు కస్టమర్ ఇలా చేసినట్లు తమ ప్రాథమిక విచారణలో తేలిందని రిలయెన్స్ వివరణ ఇచ్చింది. నెల రోజులుగా తమ 60 లక్షల మంది కస్టమర్లకు జియో ఫోన్లను రిలయెన్స్ అందిస్తున్నది. అయితే బ్యాటరీ పేలుడు ఘటన మాత్రం ఇదే తొలిసారి. కశ్మీర్‌లో ఈ ఘటన జరిగినట్లు టెక్ బ్లాగ్ ఫోన్ రాడార్ రిపోర్ట్ చేసింది. అయితే ఈ ఫోన్ పేలుడుకు సంబంధించి ఫొటోను ట్వీట్ చేసిన సదరు నెటిజన్.. తర్వాత దానిని డిలిట్ చేశాడు. ఈ పేలుడులో ఫోన్ వెనుక భాగం పూర్తిగా పాడైపోగా.. ముందు భాగం మాత్రం చెక్కు చెదరనట్లు ఫొటోలు స్పష్టంగా కనిపిస్తున్నది. అయితే ఈ పేలుడు తర్వాత కూడా బ్యాటరీ పనిచేస్తున్నట్లు ఈ ఫోన్‌ను చెక్ చేసిన లైఫ్ డిస్ట్రిబ్యూటర్ చెప్పాడు.

ఈ ఘటనపై రిలయెన్స్ వెంటనే స్పందించింది. ఆ సంస్థ ప్రతినిధి వివరణ ఇచ్చారు. జియో ఫోన్లను అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో తయారు చేయించాం. ప్రతి ఫోన్‌ను క్వాలిటీ టెస్ట్ చేయించాం. పేలుడు ఘటన గురించి మాకు తెలిసింది. అయితే అది కావాలనే చేసినట్లు మా విచారణలో తేలింది. జియో బ్రాండ్‌ను దెబ్బ తీయాలన్న ఉద్దేశంతో కొందరు కావాలనే ఈ పని చేశారు. దీనిపై పూర్తిస్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం అని ఆ ప్రతినిధి స్పష్టంచేశారు.

జీరో ఎఫెక్టివ్ ప్రైస్ అంటూ 1500 డిపాజిట్‌తో జియో ఫీచర్ ఫోన్లను కస్టమర్లకు అందిస్తున్నది రిలయెన్స్. స్మార్ట్‌ఫోన్‌లాంటి ఫీచర్లతో ఇప్పటికే జియో ఫోన్‌కు పాజిటివ్ రివ్యూలు వచ్చాయి. ఈ ఫోన్‌కు పోటీగా కార్బన్‌తో చేతులు కలిపి ఎయిర్‌టెల్ ఆండ్రాయిడ్ స్మార్ట్‌ఫోన్‌ను, మైక్రోమ్యాక్స్‌తో కలిసి బీఎస్ఎన్ఎల్ భారత్-1 4జీ ఫీచర్ ఫోన్‌ను మార్కెట్లోకి తీసుకొచ్చాయి.

# ఆధ్యాత్మిక ఉట్టిపడుతోంది

## సింహాద్రినాధుని దర్శించుకున్న చీఫ్‌ఎన్నికల అధికారి బన్వర్ లాల్

సింహాచలం : సింహగిరిపై కొలువైఉన్న వరాహలక్ష్మీనృసింహ స్వామివారిని చీఫ్‌ఎన్నికల అధికారి బన్వర్ లాల్ దంపతులు దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ మర్యాదల ప్రకారం సహాయ కార్యనిర్వహణాధికారి ఎంవీకే ఆచార్యులు వేసి ఘనస్వాగతం పలికారు. అర్చకస్వాములు పూర్ణకుంభంతో ఆహ్వానం పలికారు. తొలుత వీరు కప్పస్థంభం ఆలింగనం చేసుకున్నారు. వేదనాదాల నడుమ బెడా ప్రదక్షణ చేశారు. స్వామివారికి తమ గోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం వేదపండితులు ఆశీర్వచనం పలికారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఆలయ పరిసర ప్రాంతం ఆధ్యాత్మికత ఉట్టిపడేలా చాల బాగుందన్నారు. భవిష్యత్ దృష్ట్యా ఎన్నికలలో ప్రధాన సంస్కరణలో మీరు తీసుకోనబోయే నిర్ణయాలు ఏమిటి అని విలేఖరులు ప్రశ్నించగా. ఆయన సమాధానం



ఇస్తూ 1952లో జరిగిన ఎన్నికలకు ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల విధానం ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు. రాబోయే ఎన్నికల్లో వివిపేట్ ఓటర్ వేరిఫైబుల్ పేపర్ ట్రైల్ ఓటరు వేసేటప్పు డు ఎవరికైతే ఓటు వేస్తున్నారో పేపర్ పై ప్రింట్ అయి కనిపిస్తుందన్నారు.

# 110 కోట్ల మందికి గుర్తింపే లేదు

### ఇక్కడా మనమే ఫస్ట్?



వాషింగ్టన్: ప్రపంచ వ్యాప్తంగా ఏ గుర్తింపునకూ నోచుకోని వారి సంఖ్య ఎంతో తెలుసా? అక్షరాలా 110 కోట్లు. వీరిలో మూడో వంతు చిన్నారులే ఉన్నారట. విచిత్రమేమిటంటే.. 21 కోట్ల మందితో మన దేశం ఈ జాబితాలో ప్రథమ స్థానంలో ఉండడం. వరల్డ్ బ్యాంక్‌కు చెందిన ఐడెంటిఫికేషన్ ఫర్ డెవలప్‌మెంట్ (ఐడీ4డీ) కార్యక్రమం చేపట్టిన సర్వే వివరాలు చూస్తే ఆశ్చర్యం కలగక మానదు. మన దేశ జనాభాలో దాదాపు 16 శాతం మందికి నేటికీ ఏ గుర్తింపూ లేదట. ఆధార్ కార్డు.. ఓటర్ ఐడీ.. రేషన్‌కార్డు.. పాస్‌పోర్ట్.. డ్రైవింగ్ లైసెన్స్.. ఇలాంటివన్నీ అధికారికంగా మన అస్తిత్వాన్ని నిరూపించే గుర్తింపు కార్డులు. వీటిని ఒక్కో దేశంలో ఒక్కోవిధంగా పిలుస్తుంటారు. ప్రభుత్వం కల్పించే సౌకర్యాలు మనకు చేరాలంటే గుర్తింపు కార్డు తప్పనిసరి. మరి వీటిలో ఒక్కటీ లేకుంటే? మనిషిగా పుట్టి, పెరుగుతున్నా ప్రభుత్వానికి తెలియకుంటే?.. వారంతా గుర్తింపులేని వ్యక్తుల కిందే లెక్క.

ఏ గుర్తింపు కార్డు లేని వ్యక్తులు మనదేశంలో 21 కోట్ల మంది ఉన్నారట. అంటే మన జనాభాలో దాదాపు 16 శాతం మంది. ఇక మన దాయాది దేశం పాకిస్తాన్ లో అయితే 42.5 శాతం మంది గుర్తింపు లేకుండా బతికేస్తున్నారు. నైజీరియాలో ఏకంగా 77 శాతం మంది జనాభాకు గుర్తింపు కార్డులే లేవట. వరల్డ్ బ్యాంక్‌కు చెందిన ఐడెంటిఫికేషన్ ఫర్ డెవలప్‌మెంట్ (ఐడీ4డీ) కార్యక్రమం చేపట్టిన సర్వే వెల్లడించిన కఠోర సత్యాలివి. ప్రపంచవ్యాప్తంగా ఏ గుర్తింపునకూ నోచుకోనివారు 110 కోట్ల మంది ఉండగా, వారిలో మూడోవంతు చిన్నారులే. ఈ జాబితాలో మన భారత దేశం మొదటిస్థానంలో ఉండడం గమనార్హం.




# రక్షణ రంగ ఉద్యోగులకు ఏయూ నిరంతర సేవలు

ఆంధ్రా యూనివర్శిటీః రక్షణ రంగ ఉద్యోగులకు నిరంతరం సేవలు అందించడానికి ఏయూ సిద్ధంగా ఉందని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. సోమవారం ఉదయం ఏయూ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగంలో రక్షణ రంగాల ఉద్యోగులకు సైబర్ సెక్యూరిటీపై మూడు నెలల శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ దేశ భక్తులకు మేధోజ్ఞానాన్ని పంచే అవకాశం ఏయూకు లభించిందన్నారు. ఇఎన్‌సి కమాండ్ ఐటి ఆఫీసర్ కమోడోర్ మనీష్ ఆనంద్ మాట్లాడుతూ ఐటి సాంకేతికత రక్షణ వ్యవస్థలకు పెను సవాళ్లను విసురుతుందన్నారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.ఎస్ అవధాని మాట్లాడుతూ సైబర్ సెక్యూరిటీ నిపుణులకు ఉపాధికి ఢోకా లేదన్నారు. కంప్యూర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక అంశాల నుంచి బోధన జరుపుతామన్నారు. శిక్షణ కార్యక్రమం సమన్వకర్త ఆచార్య డి.లలిత భాస్కరి మాట్లాడుతూ బోధనతో సమానంగా ప్రత్యక్ష శిక్షణ అందించడం జరుగుతుందన్నారు.

# జివిఎంసి గ్రీవెన్స్‌కు 53 ఫిర్యాదులు




విశాఖపట్నం : జివిఎంసి ప్రధాన కార్యాలయంతో పాటు అన్ని జోనల్ కార్యాలయాలలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌డేలో మొత్తం 53 ఫిర్యాదులు అందాయి. కమిషనర్ హరినారాయణన్ ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరిస్తూ వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అందిన మొత్తం 53 పిర్యాదులలో ప్రధాన కార్యాలయానికి సంబంధించి 19 ఫిర్యాదులు అందాయి. ఒకటవ జోన్‌కు సంబంధించి 4, నాలుగవ జోన్‌కు సంబంధించి 8, ఐదవ జోన్‌కు సంబంధించి 21, ఆరవజోన్‌కు సంబంధించి ఒకటి ఫిర్యాదులు అందాయి. వీటిలో టౌన్‌ప్లానింగ్ విభాగంకు సంబంధించి 21, ప్రజారోగ్యవిభాగానికి సంబంధించి 6, ప్రధానఇంజనీరు విభాగానికి సంబంధించి 9, యుసిడి విభాగంకు సంబంధించి 2, డిప్యూటి కమిషనర్ రెవిన్యూ విభాగంకు 6, ఇతరులకు సంబంధించి 9 పిర్యాదులు అందాయి.

# 39 మంది భార్యలు, 181 మంది కుటుంబ సభ్యులు



ఐజాల్ : అది మిజోరామ్ రాష్ట్రంలోని బక్తావంగ్ గ్రామం. ఆ గ్రామంలో నాలుగంతస్తుల భవనం. అందులో వందగదులు ఉన్నాయి. వాటిల్లో 181 మంది నివసిస్తున్నారు. వారంతా ఒకటే కుటుంబం సభ్యులంటే ఆశ్చర్యం వేస్తోంది. అవును ప్రపంచంలోనే అతి పెద్ద కుటుంబంగా ఘనతి కెక్కిన 72 ఏళ్ల జియోనా కుటుంబం ఈ భవనంలోనే నివసిస్తోంది.

ఆయనకు 39 మంది భార్యల ద్వారా 94 మంది పిల్లలు పుట్టారు. ఆయనకు 14 మంది కోడళ్లు, 40 మంది మనుమలు, మనుమరాళ్లు ఉన్నారు. ఒక్క కుటుంబంలోని నలుగురు వ్యక్తులే కలసి మెలసి ఉండని ఈ రోజుల్లో ఏకంగా ఇంతమంది భార్యలు, పిల్లలు, వారి పిల్లల పిల్లలు, కలసిమెలసియే కాకుండా ఉల్లాసంగా, ఉత్సాహంగా జీవిస్తున్నారు. వారంతా వంటావార్పు కలసే చేసుకుంటారు. రోజుకు ఆ భారీ కుటుంబానికి 50 కిలోల బియ్యం, 70 కిలోల మాంసం కావాలట. జియోనా పుట్టుకతోని ధనవంతుడు అవడం వల్ల అంత మందిని ధైర్యంగా పెళ్లి చేసుకున్నారు.

వయస్సులో ఉండగా అందరి పోషణ బాధ్యత ఆయనే చూసుకోగా, ఇప్పుడు కుటుంబం పోషణకు కుటుంబంలోని సభ్యులంతా తలా ఓ చేయి వేస్తున్నారు.

జియోనా కుటుంబానికి సంబంధించిన ఫొటోలు ఇదివరకే వెలుగులోకి రాగా, ఇప్పుడు ఆయన కుటుంబానికి సంబంధించిన ఓ వీడియో వెలుగులోకి వచ్చింది.

### 46 ఏళ్ల తర్వాత టీమిండియాలో

# మన ఫాస్ట్ బౌలర్..



హైదరాబాద్ : టీమిండియా జట్టుకు హైదరాబాదీ ఫాస్ట్ బౌలర్లు ఎప్పుడు ఆడారో తెలుసా. మొహమ్మద్ సిరాజ్ తాజాగా న్యూజిలాండ్‌తో జరగనున్న టీ20 సిరీస్‌కు ఎంపికైన విషయం తెలిసిందే. కానీ చివరిసారి టీమిండియాకు ఆడిన హైదరాబాద్ ఫాస్ట్ బౌలర్ గోవిందరాజ్. మాజీ పేసర్ గోవిందరాజ్.. 1971లో వెస్టిండీస్ టూర్‌కు వెళ్లాడు. మళ్లీ 46 ఏళ్ల గ్యాప్ తర్వాత ఇప్పుడు సిరాజ్ ఎంపిక కావడం విశేషం. హైదరాబాద్ సన్‌రైజర్స్ తరపున గత సీజన్‌లో స్పీడ్ బౌలర్‌గా సిరాజ్ అద్భుతంగా రాణించాడు. అక్కడే అతను అందర్నీ అట్రాక్ట్ చేశాడు. సన్‌రైజర్స్ కెప్టెన్ డేవిడ్ వార్నర్ కూడా సిరాజ్ బౌలింగ్ స్టయిల్‌ను మెచ్చుకున్నాడు. కీలకమైన మ్యాచుల్లో సిరాజ్ చాలా చాకచక్యంగా బౌలింగ్ చేశాడు. సిరాజ్ ఓ నాణ్యమైన బౌలర్ అని, కొత్త బంతితో కానీ.. చివరి ఓవర్లలోనూ అతను మెరుగ్గా బౌలింగ్ చేస్తాడని వార్నర్ మన హైదరాబాదీపై ప్రశంసలకు కురిపించాడు.

వాస్తవానికి సన్‌రైజర్స్ టీమ్‌కు 2.6 కోట్లకు ఎంపికై అందర్నీ స్టన్ చేశాడు. సిరాజ్ బౌలింగ్‌లో పేస్ ఉందని, డొమెస్టిక్ సీజన్ కూడా అద్భుతంగా ఉందని, అతను మనసు పెట్టి అన్నీ నేర్చుకుంటున్నాడని, అదో మంచి సంకేతమని వార్నర్ ఇటీవల తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. ప్రస్తుతం భారత బౌలింగ్ కోచ్‌గా ఉన్న భరత్ అరుణ్ నుంచి కూడా సిరాజ్ చాలా నేర్చుకున్నాడు.

గత ఏడాది భరత్ అరుణ్.. హైదరాబాద్ టీమ్‌కు బౌలింగ్ కోచ్‌గా ఉన్నాడు. వికెట్ టేకింగ్ బౌలర్‌గా తనను మార్చింది కోచ్ భరత్ అని సిరాజ్ కూడా చెబుతుంటాడు. యార్కర్లు, ఇన్‌స్వింగర్లు ఎలా వేయాలో అరుణ్ నేర్పాడన్నాడు.

ఇన్ స్వింగర్, డిసెప్టివ్ బౌన్సర్లు వేయడంలో సిరాజ్ మేటి అని కోచ్ అరుణ్ తెలిపాడు. సిరాజ్ ఒక్కొక్కసారి 140 వేగంతోనూ బంతులు వేయగలడన్నాడు. బౌలింగ్ కోచ్ అరుణ్ చేతిలో సిరాజ్ మరింత పదునెక్కే అవకాశాలున్నాయి.

సన్‌రైజర్స్ టీమ్‌కు మెంటర్‌గా ఉన్న వీవీఎస్ లక్ష్మణ్‌ను కూడా సిరాజ్ బౌలింగ్ అమితంగా ఆకట్టుకున్నది. వార్నర్, లక్ష్మణ్ సూచలనలు, సలహాలతో సిరాజ్ ఐపీఎల్‌లో రాటు తేలాడు. మంచి బౌలర్‌గా గుర్తింపు తెచ్చుకున్నాడు.

23 ఏళ్ల సిరాజ్ గత ఏడాది రంజీ సీజన్‌లో మొత్తం 41 వికెట్లు తీసుకుని మూడవ అత్యుత్తమ బౌలర్‌గా నిలిచాడు.

# అహింసే అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతుంది

## అమెరికన్ గాంధీ బెర్ని మేయర్




ఆంధ్రా యూనివర్శిటీః అహింసే అన్ని సమస్యలకు పరిష్కారం చూపగలదని అమెరికన్ గాంధీ బెర్ని మేయర్ అన్నారు. సోమవారం ఉదయం ఏయూ ఆర్ట్స్ కళాశాల సమావేశ మందిరంలో విద్యార్థులతో నిర్వహించిన ఇష్టాగోష్టిలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ గాంధీజీ జీవితం తనకు స్ఫూర్తిని ఇచ్చిందన్నారు. గాంధీజీ సందేశమే మన సందేశమన్నారు. ప్రపంచ వ్యాప్తంగా పెరిగిపోతున్న అణ్వాయుధాలకు శాంతితో పరిష్కారం చూపగలమన్నారు. జర్నలిజం విద్యార్థులు వాస్తవాలను పరిశీలిస్తూ సత్యాన్ని ప్రజలకు అందించాలన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలను ప్రోత్సహించాలన్నారు. ప్రపంచ శాంతికి ప్రతీ వ్యక్తి కృషిచేయాలన్నారు. ఏయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.రామ మోహన రావు మాట్లాడుతూ గాంధీజీ సూత్రాలను విద్యార్థులకు బోధించడం వలన వారు హింసకు దూరంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం మాజీ వీసీ ఆచార్య వి.బాల మోహన దాస్, ఏయూ జర్నలిజం బిఓఎస్ చైర్మన్ ఆచార్య పి.బాబి వర్ధన్, విదేశీ భాషల అధ్యయన విభాగం సంచాలకులు ఆచార్య డి.వి.ఆర్ మూర్తి, డాక్టర్ కె.శాంతి, చల్లా క్రిష్ణవీర్ అభిషేక్ , జమ్ము నారాయణ రావు, ప్రభాకర్ తదితరులు ప్రసంగించారు. వర్సిటీ తరపున బెర్నిమేయర్‌ను సత్కరించారు. అనంతరం విద్యార్థుల ప్రశ్నలకు బెర్నిమేయర్ సమాధానమిచ్చారు. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com